



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 11 | సంచిక 66 | కర్నూలు | మంగళవారం 14-04-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2

**దరఖాస్తు నుంచి అనుమతుల వరకు ఆన్‌లైన్**

**కేంద్ర కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ బృందంతో సీఎం సమీక్ష**



అమరావతి,ఏప్రిల్13(శ్రీచక్ర) : మే నెలాఖరులోగా డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు అన్నారు. దరఖాస్తు నుంచి అనుమతుల వరకు వివరాలన్నీ ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి నందీప్ పౌండ్రిక్ నేతృత్వంలోని కేంద్ర ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రతిపాదిత డీ-రెగ్యులేషన్ ఫేజ్-2 విధానాలపై చర్చించారు. పరిశ్రమల ఏర్పాటులో వేగం, అనుమతుల సులభతరంపై మాట్లాడారు. కేంద్రం రూపొందించిన ప్రతిపాదనలను సందీప్ పౌండ్రిక్.. ముఖ్యమంత్రి ఎదుట ఉంచారు. ఈ ప్రతిపాదనలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ సీఎం సమీక్షించారు. పరిశ్రమలకు అనుమతులు, నిబంధనల్లో రాష్ట్రం చాలా ముందుందని సందీప్ పౌండ్రిక్ చెప్పగా.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం అవలంబిస్తున్నట్లు వెల్లడించారు. డీ-రెగ్యులేషన్ ఫేజ్-3 చేపడుతున్నారా? అని సందీప్ పౌండ్రిక్‌ను సీఎం అడిగారు. జూన్ నెల నుంచి ఫేజ్-3పై పని చేస్తామని ఆయన తెలిపారు. ఫేజ్-3లో టెక్నాలజీ అనుసంధానం, ఏఐ టూల్స్ వినియోగానికి పెద్దపీట వేయాలని సీఎం కోరారు.ప్రస్తుతం 800కు పైగా ఉన్న నిబంధనలను 100 లోపునకు తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. ప్రజల భద్రత, పర్యావరణం విషయంలో రాజీపడొద్దన్నారు. వేధింపులు లేకుండా థర్డ్ పార్టీ తనిఖీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. అటవీ చట్టాలను సరళీకరించాలని కేంద్ర బృందానికి సూచించారు. ఫైర్ సేఫ్టీపై నేషనల్ బిల్డింగ్ కోడ్ స్థానంలో రాష్ట్ర నిబంధనల విషయంలో పలు సూచనలు చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలన్నారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా నిబంధనలు సవరించాలన్నారు. స్టీల్ సెక్రటరీ ప్రతిపాదనలపై రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతోనూ లను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలని సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రజల భద్రత, పర్యావరణం వంటి అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. డబుల్ లైసెన్సింగ్ తరహా పద్ధతులను తప్పించాలని దిశా నిర్దేశం చేశారు. ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటే జీవిత కాలం చెల్లుబాటు కావాలని సూచించారు. మే నెలాఖరులోగా డీరెగ్యులేషన్ ఫేజ్-2 అమల్లోకి వచ్చేలా చూడా లని.. ఆ మేరకు ఆర్డినెన్సులు తీసుకురావాలని దిశానిర్దేశర చేశారు. దరఖాస్తు నుంచి అను మతుల వరకూ మొత్తం పక్రియను ఆన్‌లైన్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫేజ్-2 అమలు తర్వాత పరిశ్రమల అనుమతుల ఏర్పాటుకు ఇప్పుడున్న పక్రియలో 40 శాతం మేర సమయం తగ్గాలని సూచించారు. పరిశ్రమలకు అను మతులు, నిబంధనలను సడలించే విషయంలో తమ ప్రతి పాద నలకంటే ఏపీ చాలా ముందుందని కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్ తెలిపారు. ప్రజలకు సేవలు అందించడం కోసం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు.

## రాష్ట్రపతిని కలిసిన లోకేశ్ బృందం



న్యూఢిల్లీ,ఏప్రిల్13(శ్రీచక్ర) : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఏపి ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. అమరావతి బిల్లు అమల్లోకి రావడంతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు ముర్ముతో భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు. అమరావతి రాజధాని ప్రజల కల అన్నారు. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాలు ఉదారంగా ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించారు.




## శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రైలు

**హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన రామ్మోహన్**



శ్రీకాకుళం,ఏప్రిల్13(శ్రీచక్ర) శ్రీకాకుళం జిల్లావాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా మొదటి రెగ్యులర్ రైలు ప్రారంభమైది. హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. రూ.35 కోట్లతో శ్రీకాకుళం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేశామని రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరిందంటూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. 75 ఏళ్ల జిల్లా చరిత్రలో తొలిసారిగా శ్రీకాకుళం నుంచి తిరుపతికి నేరుగా రెగ్యులర్ రైలు సర్వీస్ ప్రారంభమైందని తెలిపారు. త్వరలో మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పూర్తవుతుందని తెలిపారు. ఇక హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు శ్రీకాకుళం రోడ్ నుంచి ప్రతి సోమవారం, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం అందుబాటులో ఉంటుంది. గతంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని శ్రీకాకుళం నుంచి తిరుపతికి రైలు నడపాలని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరారు. వెంటనే స్పందించిన రైల్వేమంత్రి ఈ ప్రతిపాదనలపై అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రెగ్యులర్ రైలును మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈక్రమంలో తాజాగా శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి తిరుపతికి రైలు నంబర్ 17439/40 హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభమైంది. ఈ హమ్ సఫర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఆదివారం సాయంత్రం తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. అలాగే ప్రతి సోమవారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరుతుంది.

## 21వ శతాబ్దం మహిళలదే.. కొత్త చరిత్రను లిఖించనున్నాం: మోదీ



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) మహిళా రిజర్వేషన్ చట్టంతో ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారుపాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.'మహిళా సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. ఖలో కోరారు.

## మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరిక**

భీమవరం,ఏప్రిల్13(శ్రీచక్ర) :మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష తప్పదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరించారు. కొంతమంది మతమార్పిడి విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రఘురామకృష్ణంరాజు అన్నారు. సోమవారం మత మార్పిళ్లపై రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది.. ఆర్టికల్ 25 మతం మారే స్వేచ్ఛ ఇచ్చింది. మతతత్వాన్ని మార్చే అధికారం రాజ్యాంగానికి లేదు. దయచేసి హిందూ దళిత సోదరులను మోసం చేయకండి. క్రిస్టియన్‌లకు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టే హక్కు లేదని అన్నారు. గత నెలలో పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు లోని పెదపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి పూజలు నిర్వహించేందుకు వెళ్లిన రఘురామకృష్ణరాజుతో పాటు జనసేన నాయకులపైనా కత్తులు, మేకులతో ఆందోళనకారులు దాడి చేశారు. దళితుల ముసుగులో క్రైస్తవులు తమపై దాడికి దిగారని రఘురామ ఆరోపించారు. అన్య మతస్థులు అనుమతిస్తేనే గానీ శ్రీరాముడి దేవాలయానికి వెళ్లి దండ వేయలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో.. ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం.. పూర్తిగా కృష్ణ శిలతో అద్భుతంగా కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కు చెదరని విధంగా త్వరలో నిర్మాణం చేపడతాము' అని రాసుకొచ్చారు.

## చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత

విశాఖపట్నం:(శ్రీచక్ర) రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ నెల 20న జరగనున్న అప్పన్న స్వామివారి చందనోత్సవం ఏర్పాట్లను హోంమంత్రి పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఔఆఖీఈ, ూఆఖీఈ బృందాలు ఆలయం వద్ద సిద్ధంగా ఉండాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, అవసరమైతే ంఎ టెక్నాలజీ వినియోగించాలన్నారు.



భక్తుల కోసం పెద్ద ఎత్తున ూఖీూ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.హోంమంత్రి అనిత మాట్లాడుతూ, చందనోత్సవం ఒక అపురూపమైన ఘట్టమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని పది చోట్ల మెడికల్ క్యాంపులు, తాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

**తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు**

**మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు**

అమరావతి,ఏప్రిల్13(శ్రీచక్ర) : శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు.

# సంపాదకీయం

## అంబేద్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేద్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితోద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకేనేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్తాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హాపూర్ మహారాజ్ సాహు మహారాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ూబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. అయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### మద్దతు తెలిపిన బీఎస్పీ కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్



కర్నూలు,ఏప్రిల్13 (శ్రీచక్ర): రెవరెండ్ ఎస్ జయ కాంత్ క్రిస్టియన్, రెవరెండ్ ఎ ప్రభు దాస్× కర్నూలు పోలము బాప్టిస్ట్ సంఘముల సమాజం మరియు ఇండియన్ క్రిస్టియన్ మైనారిటీ రైట్స్ ప్రొటెక్షన్ ఫెడరేషన్ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎస్ జయ కాంత్ క్రిస్టియన్, ఎ ప్రభుదాస్, గాడి అరుణ్ కుమార్ లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును డిమాండ్ చేశారు. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ప్రభుత్వాన్ని కోరారు. నిన్న సోమవారం క్రైస్తవ నాయకులు విశ్వాసులుకర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సోమవారం జెసి నూరుల్ కమర్ ని కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి సమానత్వ హక్కు (ఆర్టికల్ 14), వివక్షకు వ్యతిరేక రక్షణ (ఆర్టికల్ 15), మరియు మత స్వేచ్ఛ (ఆర్టికల్ 25) కల్పించబడినవి. అయినప్పటికీ, 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం ఎస్సీ హోదా కేవలం హిందూ మతానికి మాత్రమే పరిమితం చేయబడటం వల్ల, క్రైస్తవ మతం స్వీకరించిన దళితులు ఈ హక్కులను కోల్పోతున్నారు. మత మార్పిడి చేసినప్పటికీ దళితుల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో పెద్దగా మార్పు ఉండకపోయినా, వారికి లభించే రిజర్వేషన్లు మరియు ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నిలిపివేయబడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఇది ఆర్టికల్ 14, 15 ప్రకారం సమానత్వ హక్కులకు భంగం కలిగించడమే కాకుండా, ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛను కూడా పరిమితం చేస్తోంది. అందువల్ల, మా వినతులు క్రింది విధంగా ఉన్నాయి: 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ను సవరణ చేసి, దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయగలరు.మత స్వేచ్ఛను గౌరవిస్తూ, మత మార్పిడి చేసిన దళితులపై ఉన్న వివక్షను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి. ఈ అంశంపై రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు నివేదిక పంపించి, తగిన విధాన మార్పులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.మతం మారినంత మాత్రాన పేదరికం పోయి ధనవం తులు కారని, దళితులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్ ను వదులుకునేటంత హోదాకు రారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని న్యాయం చేయాలని కోరారు.

## పెద్దకడుబూరు మండల తాసిల్దార్ గా వలీబాషా బాధ్యతలు స్వీకరణ,



పెద్దకడబూరు, ఏప్రిల్, 13 (శ్రీ చక్ర): పెద్దకడబూరు మండల తహసిల్దార్ గా వలీబాషా సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పెద్దకడబూరు మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి ఒక్క రైతుకు రెవెన్యూ సమస్య లోటు రాకుండా సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు. మండల ప్రజలకు ఎల్లవేళలా సేవలందిస్తానని తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యాలయంలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసికట్టుగా పని చేసి, తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. మండలంలోని పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు రైతులు, గ్రామ విఆర్వోల నుండి సంబంధిత అధికారుల నుండి ఆధారాలు సేకరించి ఎటువంటి రెవెన్యూ సమస్యలనైనా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మండల ప్రజలకు సూచించారు. గ్రామాల్లోని ఎటువంటి రెవెన్యూ సమస్యలు నైనా చిన్న, చిన్న లోటు పాట్లు ఉన్న అలాంటి సమస్యలను గ్రామ సచివాలయం సర్వేరు, గ్రామ సంబంధిత విఆర్వోలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆహార నియమావళిని తప్పక పాటించాలి.., అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి సూపర్వైజర్ ఐ. క్రిష్ణమ్మ

కోట: ఏప్రిల్ 13 (శ్రీ చక్ర):కోట మండలంలోని శ్యామసుందర పురం లో అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ముని కుమారి ఆదేశాల మేరకు అంగన్వాడి సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరు సంవత్సరాల లోపల పిల్లల తల్లులకు ట్యాగ్ చేసిన జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు గురించి, అదేవిధంగా ఉప్పు,చక్కెర,ఆయిల్ తక్కువ మోతాదులో వాడుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణమ్మ తెలియజేశారు.అదేవిధంగా ఆరు సంవత్సరాల వయసు గల పిల్లల తల్లులకు వారి వారి పిల్లలకు ఫోన్ వినియోగం తగ్గించాలని,ఫోన్ యొక్క స్క్రీన్ వలన పిల్లల యొక్క కంటి చూపుకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు.అంతేకాకుండా పిల్లలు తీసుకునే ఆహార నియమాలను సక్రమంగా పాటించాలని పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ,ఎం.ఎల్ హెచ్పి విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి,మస్తానమ్మ, పెంచలమ్మ,పిల్లల తల్లులు, గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దాత్రుత్వంతో దేవాలయ నిర్మాణానికి 50 వేలు ఎస్ ఐ చేతులు మీదుగా అందజేత..,ఆలయ నిర్మాణానికి కోట ఎస్ ఐ 10 వేలు ఆర్థిక సాయం..,



కోట : ఏప్రిల్ 13 (శ్రీ చక్ర):కోట మండలంలోని కేశవరం పంచాయతి సిద్దమ్మ కండ్రిగ గ్రామంలో శ్రీ చెంచమ్మ తల్లీ ఆలయ నిర్మాణానికి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దాత్రుత్వంతో 50 వేల రూపాయలు అందజేశారు.అదేవిధంగా కోట ఎస్ ఐ పవన్ కుమార్ 10 వేల రూపాయలు ను అందజేశారు.ఈ సందర్భంగా సిద్దమ్మ కండ్రిగ గ్రామంలో ఉన్న చెంచమ్మ తల్లీ ఆలయం వద్ద కోట మండలం ఎస్ ఐ పవన్ కుమార్ కేశవరం పంచాయతి చెరువు ఆయకట్ట ప్రెసిడెంట్ తల బాబు,చిట్టేడు పి ఏ సీ ఎస్ చైర్మన్ చాపల.శ్రీనివాసులు, కేశవరం టీడీపీ నాయకులు,వర్ధగలు కోటేశ్వర ప్రసాద్,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కనుమూరు వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చాపల.రవికుమార్, బూతు ఇంచార్జిలు,చిట్టేటి నాగూరయ్య,కొకళ్ళ భూపతి,యూనిట్ ఇంచార్జి పసుపులేటి వేణు,చాపల విష్ణు,బండి చెంచయ్య,బండి కన్యయ్య,చెంచురామయ్య లు చేతులు మీదుగా ఈ విరాళమును వారికీ అందజేయడం జరిగింది.అయితే కోట ఎస్ ఐ పవన్ కుమార్ ఆలయం నిర్మాణానికి తక్షణమే స్పందించి తన వంతు 10 వేల రూపాయలును స్వంత నిధులను వారికీ ఇవ్వడంతో ఒక్కసారిగా ఎస్ ఐ మంచి హృదయానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సత్యవేడు మండలం కేంద్రంలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ భవనం నిర్మాణానికి కలెక్టర్ వెంకటేశ్వర్లు కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం

వరదయ్యపాలెం ఏప్రిల్ 13(శ్రీ చక్ర) సహకరించండి కె.వి.బి పురం మండలం లో టిటిడి కళ్యాణ మండపం స్థలం ఇప్పించి, నిర్మించాలని కోరారుకె.వి.బి పురం మండలంలో సి .కె పూడి కాజ్ వే కు భూమి పూజ చేయడానికి రావాల్సిందిగా కోరారు,కలెక్టర్ వెంకటేశ్వర్ల కు విన్నమించిన ఎమ్మెల్యే ఆదిమూలం,సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి దినాన్ని పురస్కరించుకుని సత్యవేడు నియోజకవర్గం కోనేటి ఆదిమూలం , కె.వి.బి మండలంలో టీటీడీ కళ్యాణ మండపనకు స్థలం ఇప్పించి, టీటీడీ కళ్యాణ మండపం నిర్మించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. సత్యవేడు ముండల క్రేంద్రంలో భారత రత్న డాఎబి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి ఏప్రిల్ 14 తేదిన డా బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రూ. 50.00 లక్టలు మంజూరు చేయవలసిందిగా కోరారు, కే వి బి పురం మండలంలో సి .కె పూడి కాజ్ వే కు కోటి 1.80 లక్షలు రూపాయలు మంజూరు చేసారు, కలెక్టర్ ని సదరు కాజ్ వే కు వచ్చి భూమి పూజ చేయడానికి రావాల్సిందిగా కోరారు,తన వినతులకు కలెక్టర్ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు

## సకాలంలో అంగన్వాడి కేంద్రాలకు బియ్యం పంపిణీ చేయాలి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర): జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు బియ్యం సరఫరా సకాలంలో, నాణ్యతతో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కర్నూలు నగరంలోని సివిల్ సప్లై బఫర్ గోదాంను ఆయన సందర్శించి, ప్యాకింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేయబడుతున్న 3 కిలోల మరియు 25 కిలోల బియ్యం ప్యాకెట్ల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్యాకింగ్ విధానం, నాణ్యత ప్రమాణాలు, సరఫరా వ్యవస్థపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1886 అంగన్వాడి కేంద్రాలకు ప్రతి నెల సరఫరా జరిగే బియ్యం ప్యాకెట్ల తయారీ మరియు పంపిణీలో ఎలాంటి ఆలస్యం లేకుండా సమయపాలన కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి నెల 15వ తేదీ నుంచి 20వ తేదీ లోపు ప్యాకెట్ల తయారీ పూర్తి చేసి, వెంటనే పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులతో, ప్యాకింగ్ నాణ్యత, తూకం సరైన విధంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్యాకింగ్ ఏజెన్సీ ను ఆదేశించారు. సరఫరా వ్యవస్థలో పారదర్శకత, సమర్థత పెంపొందించడంతో పాటు, ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు సమయానికి సరఫరా జరిగితేనే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందుతుందని పేర్కొంటూ, ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీ.ఎం ఎన్. వెంకట రాముడు, సంబంధిత సిబ్బంది మరియు ప్యాకింగ్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్ ఎల్ సీ కాలువ నీటిని విడుదల చేయాలి..

మంత్రాలయం, ఏప్రిల్ 13,(శ్రీచక్ర) : మంత్రాలయం, పెద్దకడబూరు మండలాల్లోని ఎల్ ఎల్ సీ(ఎంఐ ట్యాంకు) కాలువకు నీటిని విడుదల చేయాలని కోరుతూ వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి / మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ఎమ్మిగనూరు పట్టణంలోని ఎల్ ఎల్ సీ ఈఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సి. వి. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ పెద్దాయన వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడి, వైఎస్సార్సీపీ నేత లు వై.ప్రదీప్ రెడ్డి ఆదేశాలతో ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఎల్ ఎల్ సీ కాలువ సమీపంలోని రైతు లు రెండవ పంటను సాగు చేయడం జరిగింది. కావున వైఎస్సార్సీపీ ప్రభుత్వం లో ఎప్పుడు నీటి కుండలా ఉండే విధంగా చర్యలు తీసుకుని ప్రత్యక్షంగా, పరోక్షంగా తాగు, సాగునీటి ని అందజేయడం జరిగింది. అదే తరహా లోనే రెండో పంటకు నీటిని విడుదల చేశారో అదే విధంగా కూడా ఎల్ ఎల్ సీ నీటిని విడుదల చేసి అన్నదాతలకు అండగా నిలవాలని కోరారు.

## జనాభాగణం లెక్కనను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులకు ట్రైనింగ్ మీటింగ్,



పెద్దకడుమూరు, ఏప్రిల్, 13 (శ్రీచక్ర):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే 2027వ సంవత్సరం జనాభా గణనలో భాగంగా పెద్దకడబూరు మండలంలోని మండల విలేజ్ రెవెన్యూ అధికారులకు, అన్ని సచివాలయాల సిబ్బందికి 13వతేదీనుండి 22వ తేదీ వరకు జనాభా గనన లెక్కలప్రకారం ఇండ్ల జాబితాను ఏ విధంగా తయారు చేయాలి అనే విధి విధానాలను మండల ఫీల్డ్ ట్రైనర్స్ అధికారి ద్వారా వివరించడం జరిగినది.ఇందులో భాగంగా జనాభా గణన వల్ల కలుగు ప్రయోజనాలను వివరిస్తూ దేశము మరియు రాష్ట్రాలలో సామాజిక ఆర్థిక విధానపరమైన రూపకల్పన లను నిర్ణయించుటలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని మండల స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి తాసిల్దార్ క్లుప్తంగా వివరించారు. ఇదే విధంగా అడిషనల్ చార్జ్ ఆఫీసర్ అయినటు వంటి ఎంపీడీవో మాట్లాడుతూ ఇందులో పాల్గొను ప్రతి ఉద్యోగి నిబద్ధతతో జన గణనను పూర్తిచేసి మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని ప్రతి ఒక్క అధికారికి సూచించారు. ఏమాత్రం జనగణన లెక్కలు తప్పు ఒప్పులు లేనట్టు పకడ్బందీగా నిర్వహించేలా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సచివాలయాల సిబ్బంది ,మండల ఆఫీసర్లు , ఏ ఎస్ ఓ మరియు సెన్సెస్ డీలింగ్ ఆఫీసర్ ఏఎస్ఓ జూనియర్ సహాయకులు పాల్గొని జనగణన యొక్క వారి యొక్క అమూల్యమైన సందేశాలను వివరించారు. 2021లో జరగవలసిన జనాభా గణన కరోనా కారణంగా వాయిదా పడి, వచ్చేనెల మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మొదట విడతగా ఇండ్ల జాబితా తయారు చేయవలెనని జిల్లా అధికారులు మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు సూచించారు.అదేవిధంగా వచ్చే సంవత్సరం మార్చి లేదా ఏప్రిల్ మాసాలలో రెండవ విడత జన గణన జరుగుతుందని తెలియపరిచారు.

## జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. సిరి



కర్నూలు,ఏప్రిల్ 13 (శ్రీచక్ర) : జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 11ప్రైవేటు కంపెనీలలో ఉన్న 650 ఖాళీలను భర్తీ నిమిత్తం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎమ్మిగనూరు లో ఏప్రిల్ 21వ తేది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా ఔజీతిజూబీనిఎజీఎ.జీజూ.ఐనీల.తిని లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి మాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.×7799494 856,9642735717, కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (ఇంచార్జి) చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, డి.ఆర్.డి.ఏ రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆవుల మృతి

**– రైతుకు రూ.1 లక్ష సహాయం**

**బాధిత రైతుకు అండగా జిల్లా యంత్రాంగం**

**– కలెక్టర్ చేతుల మీదుగా నష్టపరిహారం**



నంద్యాల, ఏప్రిల్ 13 (శ్రీచక్ర): రుద్రవరం మండలం భూమనాయుడుపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఆవులను కోల్పోయినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, సంబంధిత రైతుకు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లోపం కారణంగా సుధాకర్ తన జీవనోపాధికి ఆధారమైన రెండు ఆవులను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాధారణంగా వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సందర్భంలోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం వర్తిస్తుందని, ఈ ఘటనలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా సహాయం అందించే అవకాశం లేదని తెలిపారు. అయితే, రైతు ఎదుర్కొన్న కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, పశుసంవర్ధక శాఖ నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం తరఫున రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తిరిగి జీవనోపాధిని సాధించుకోవాలని రైతుకు సూచించారు.

## మంత్రాలయం సిఐ గా దస్తగిరి బాబు

మంత్రాలయం , ఏప్రిల్ 13,(శ్రీచక్ర) : మంత్రాలయం నూతన సిఐగా దస్తగిరి బాబు సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు , బాల్య వివాహాలు అరికట్టేందుకు , మంత్రాలయం క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అంతకుముందు రాఘవేంద్ర స్వామి దర్శించుకున్నారు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున , మాధవరం ఎస్ఐ విజయకుమార్ లు శాలువా కప్పి పుష్పగుచ్చ ఇచ్చి స్వాగతం పలికారు. మంత్రాలయం పోలీసులు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న రామాంజులను కడప జిల్లా పులివెందుల ట్రాఫిక్ కు బదిలీ చేశారు. వారి తో పాటు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ , మల్లికార్జున , మురళి రెడ్డి , కానిస్టేబుల్ సోమశేఖర్ , పరమేష్ , ఆంజనేయులు , రామకృష్ణ , శ్రీ రాములు , రంగస్వామి , తదితరులు పాల్గొన్నారు.




# అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి

**ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి**

**జలధార–జలహారతి వంద రోజుల ప్రణాళిక నివేదికలను వెంటనే అందించాలి :జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

కర్నూలు, ఏప్రిల్ 13 (శ్రీచక్ర): అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖఉఖీూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిటిషనర్లకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ ను స్పష్టంగా ఇవ్వడం ఇవ్వాలని, ఒక వేళ సమస్య పరిష్కరించ లేకపోతే ఎందువల్ల సమస్యను పరిష్కరించలేకపోతున్నామో, పిటిషనర్లకు బాగా అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, గడువు ముగిసే వరకు చూడకుండా, ఆఖరి రోజు దరఖాస్తులను చూసి హడావుడిగా పరిష్కరిస్తే నాణ్యత ఉండదన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే పిటిషనర్లతో మాట్లాడాలన్నారు. రీఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ శాతాన్ని పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నామని, నిర్మాణాలను వేగవంతం చేసే దిశగా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జలధార?జలహారతి కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళికకు సంబంధించి గ్రామ పంచాయతీ వారీగా పనులను గుర్తించి మ్యాపులతో సహా వెంటనే నివేదికలను అందించాలని జిల్లా కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ అంశానికి సంబంధించిన శాఖలు సమన్వయంతో పనిచేసి, జిల్లాలో నీటి భద్రత, నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు కృషిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు తమ కార్యక్రమాలకు సంబంధించి ఆన్‌లైన్ డేటాతో పాటు శాఖల పనితీరులో ఎక్కడ బలంగా ఉన్నారు, ఎక్కడ బలహీనతలు ఉన్నాయో, ఇంకా ఎక్కడ దృష్టి పెట్టాలో స్పష్టంగా తెలియచేసేలా విశ్లేషణ నివేదికలను శుక్రవారం సాయంత్రం లోపు అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 14 వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ను పాటించాలని, ప్రోటోకాల్ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఆర్వో, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలకు జవాబుదారీగా పనిచేయండి

**100% ఫిర్యాదుల పరిష్కారం తప్పనిసరి**

**విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు**

**గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం**


**సచివాలయ సిబ్బందికి దిశానిర్దేశం**

**సర్ప్రైజ్ ఇన్స్పెక్షన్లు, షోకాజ్ నోటీసులు**

**పనితీరుపై కఠిన నిఘా**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**






నంద్యాల, ఏప్రిల్ 13 (శ్రీచక్ర): జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి జవాబుదారీగా పనిచేస్తూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ముందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో పరిష్కరించిన కొన్ని గ్రీవెన్సులు మళ్లీ రీఓపెన్ అవుతున్నాయని, అలాంటి కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖలకు సంబంధించిన 17 మంది అధికారులతో తాను సమీక్షిస్తానని తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత కోసం అధికారుల సమక్షంలోనే ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలను నమోదు చేసి సీఎం కార్యాలయానికి నివేదిక పంపుతామని తెలిపారు. ప్రతి వారం జరిగే సమీక్షలకు ముందు 100 శాతం ఫిర్యాదుల పరిష్కారం జరగాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. పీజీఆర్ఎస్ నివేదికలపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత వివరాలను నిర్దేశిత సమయంలోగాసమర్పించాలన్నారు. ఫిర్యాదుదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం లేదా వారి వద్దకు వెళ్లి పరిష్కారం నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఐగాట్ "4–అవర్ లెర్నింగ్" కార్యక్రమాన్ని పూర్తి చేసి వెంటనే సర్టిఫికెట్లు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారుల హాజరు, పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం సహించబోమని సూచించారు. పనితీరు ఆధారంగా మార్కులు ప్రకటిస్తామని తెలిపారు. అలాగే, కేపీఐల నమోదు, శిక్షణా కార్యక్రమాలు, సర్ప్రైజ్ తనిఖీలు, షోకాజ్ నోటీసుల జారీ వంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సెన్సస్ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇటీవల బేతంచెర్ల మండలంలోని ఆర్. కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు తెలిపారు. కొన్ని శాఖల సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతుండటంపై స్పందిస్తూ, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్త బురుజు గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్ల నిర్మాణం, సీసీ రోడ్ల పనులను వేగవంతం పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సదుపాయాల కల్పనలో జరుగుతున్న ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సంబంధిత శాఖలు సమన్వయంతో పని పెంచాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ డేకు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నందున, క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలని, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జలధార?జలహారతి కార్యక్రమాలపై నిరంతర సమీక్ష ఉంటుందని, కె.సి కాలువ మరియు తెలుగు గంగ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే ఇతర పథకాల కింద కూడా పనులు చేపట్టాలని సూచించారు.

## ఓ యూట్యూబ్ ఛానల్ విలేఖరి నన్ను నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు

**విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

కర్నూలు , ఏప్రిల్ 13 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి. కస్టమర్ సర్వీస్ పాయింట్ , ఫ్లాట్ బుకింగ్ ల పేరుతో విజయవాడకు చెందిన ఏజెంట్ సతీష్ రెడ్డి నా క్రెడిట్ కార్డును వినియోగించి రూ.8 లక్షలు తీసుకొని మోసం చేశాడని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కర్నూల్, గణేష్ నగర్ చెందిన వినోద్ కుమార్ ఫిర్యాదు చేశారు. నేను సోలార్ పంపుసెట్ల వ్యాపారం చేస్తున్నాను. ఆదోని కి చెందిన ఒక యూట్యూబ్ ఛానల్ విలేఖరి నన్ను బెదిరించి, నేను మాట్లాడిన మాటలను ఆసరాగా చేసుకుని నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆదోని, పంజరపోల్ కు చెందిన హనుమంతప్ప ఫిర్యాదు చేశారు. కల్లూరు మండలం, గోకులపాడు గ్రామానికి చెందిన హోంగార్డు పుష్పగిరి నాకు హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ . 5 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, చిదంబరావు స్ట్రీట్ కు చెందిన అశోకమ్మ ఫిర్యాదు చేశారు.ఏజెంట్ల ద్వారా పరిచయమై బెల్లం, చిప్స్ రాయలసీమ ఏరియా కు పంపుతామని చెప్పి మొత్తం రూ. 30 లక్షలు తీసుకొని రూ. 8 లక్షల సరుకు మాత్రమే పంపి, మిగిలిన డబ్బులు ఇవ్వకుండా లేదా, బెల్లనీ , చిప్స్ స్టాక్ పంపకుండా మోసం చేసిన (కర్ణాటక కు చెందిన ఆనంద్ దీపక్)( రాయచోటికి చెందిన కిషోర్ రెడ్డి) వారి పై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కర్నూల్ కింగ్ మార్కెటింగ్ చెందిన ఆనందరావు ఫిర్యాదు చేశారు.ఇద్దరు వ్యక్తులు నా కారును తీసుకొని, బలవంతంగా చెక్కులు, బాండులపై సంతకాలు చేయించుకుని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూల్, బాలాజీ నగర్ చెందిన నరసింహులు ఫిర్యాదు చేశారు. కర్నూల్ ఎస్బిఐ ట్రెజరీ బ్యాంకుకు వెళ్లాను . అందులో పని చేసే ఒక ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగి నా యొక్క ాఃఎ యోనో యాప్ ను ఇన్ స్టాల్ చేసి ఇస్తామని వ్యక్తిగత వివరాలు (ఏటిఎం, పాన్, ఓటీపీ) తీసుకుని నా ఖాతా నుంచి రూ. 3,540 మోసం చేశారని, బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదిస్తే ఔట్సోర్సింగ్ ఉద్యోగిని తీసివేశామని , నా డబ్బులు నాకు ఇప్పించి న్యాయం చేయాలని కర్నూలు, చంద్రశేఖర్ నగర్ కు చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఉద్యోగి ఆశీర్వాదం ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, రామయ్య నాయుడు, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.



**మహిళా సాధికారత, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు**

## నారీ శక్తి వందన్ సమ్మేళనం

**ఆదోని వన్ స్టాప్ సెంటర్ కు సిబ్బంది నియామకం:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



కర్నూలు , ఏప్రిల్ 13 (శ్రీచక్ర): మహిళా సాధికారత, అభివృద్ధిని ప్రోత్సహించడం నారీ శక్తి వందన్ సమ్మేళనం ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం విజ్ఞాన్ భవన్, ఢిల్లీ నుండి నిర్వహిస్తున్న నారీ శక్తి వందన్ సమ్మేళనం కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా మహిళలకు సందేశం ఇస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మహిళా నాయకత్వాన్ని పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆదోని వన్ స్టాప్ సెంటర్ లో వివిధ ఉద్యోగాల కోసం ఎంపికైన 12 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అందజేశారు. మహిళలపై హింసకు గురైన వారికి సమగ్ర సేవలు అందించేందుకు ఈ నియామకాలు ముఖ్యమని, ఎంపికైన సిబ్బంది వైద్య సేవలు, న్యాయ సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలను బాధిత మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు..వన్ స్టాప్ సెంటర్ లక్ష్యాలను సాధించడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని, తమ విధులను నిబద్ధతతో, కరుణతో, వృత్తి నైపుణ్యంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి విజయ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, సిడిపిఓలు , సూపర్వైజర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# గూడూరు రాజయ్య కు నివాళులు అర్పించిన షేక్.జలీల్ అహ్మద్



కోట :ఏప్రిల్ 13 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు కిరణ్ తండ్రి గూడూరు రాజయ్య ఆదివారం స్వర్గస్థులైయ్యారు.ఈ సందర్భంగా కోట లో ఆయన స్వగృహంలో గూడూరు రాజయ్య పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు జలీల్ అహ్మద్ నివాళులు అర్పించారు. మృదుస్వభావి కీర్తిశేషులు గూడూరు రాజయ్య ఆకస్మిక మరణం బాధాకరం అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనో ధైర్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జలీల్ అహ్మద్ తెలిపారు.జలీల్ అహ్మద్ తో పాటు ఎంపీటీసీ సభ్యులు దారా. సురేష్,షంషుద్దీన్,మండలం ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,మైనార్టీ నాయకులు నౌసాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు రాజయ్య కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్..,



కోట :ఏప్రిల్ 13 (శ్రీ చక్ర):కోట మండలం :- కోట లో ఆకుతోట వీధి నందు స్వర్గస్తులైన తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు కిరణ్ తండ్రి గూడూరు రాజయ్య కు పూలమాలవేసి నివాళులర్పించారు.గూడూరు నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సోమవారం ఆయన నివాసానికి వెళ్లి గూడూరు రాజయ్య అకస్మాత్మక మరణం చాలా బాధాకరం అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,తమ కుటుంబానికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడద్దని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ,మాజీ మండల అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,ఎంపీటీసీ సభ్యులు,శంషుద్దీన్,దారా సురేష్, మండల



కోట :ఏప్రిల్ 13 (శ్రీ చక్ర): కోట మండలం రుద్రవరం పంచాయతీ లో జలధార జల హారతి కార్యక్రమంలో భాగంగా నీటి శుభ్రత అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ఇరిగేషన్ ఏ ఈ మునిరత్నం,వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు.పంచాయతీలోని గ్రామస్థులుకు నీటి శుభ్రత పై అవగాహన కల్పిస్తూ భూ గర్భ జలాలును సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ చైతన్యవంతం కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రుద్రవరం పంచాయతీలో సీనియర్ టీడీపీ యల్లసిరి క్రిష్ణయ్య,చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు,అన్ని శాఖల అధికారులు,ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది

# కుందూరు కృష్ణ మోహన్ రెడ్డి కి ఘనంగా సన్మానం

మార్కాపురం ఏప్రిల్ 13 ( శ్రీ చక్ర)మార్కాపురం వైయస్సార్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుముల కోటిరెడ్డి మరియు ఆరోగ్య హాస్పిటల్ ఎండి కళ్యాణ్ కుమార్ రెడ్డి మరియు హాస్పటల్ సిబ్బంది తో కలిసి మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తమ్ముడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి నీ ఆరోగ్య హాస్పిటల్ నందు దుశ్యాలువతో మరియు పుష్పగుచ్చం అందజేసి ఆయనకు ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు



# అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే మహనీయులు





రామచంద్రపురం, ఏప్రిల్13 (శ్రీచక్ర) భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కుల పరిరక్షకుడిగా, సామాజిక సమానత్వానికి పరిరక్షకుడిగా ప్రాతినిధ్య వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడని పలువురు వక్తలు కొనియాడారు. ఈ మేరకు సోమవారంరామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలపొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు కె. రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రామకృష్ణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వీరి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభను నిర్వహించారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యా విస్తరణ కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య ప్రాచుర్యానికి విశేష కృషి చేశారు. సమాజంలో ఉన్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ భావనను బలపరిచారని పేర్కొన్నారు. అదే విధంగా, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, దళితుల హక్కుల పరిరక్షకుడిగా, సామాజిక సమానత్వానికి ప్రాతినిధ్యం వహించిన మహానుభావుడు అని తెలియజేశారు. అదేవిధంగా పార్లమెంటులో 30 ఏళ్ల నిరీక్షణకు మహిళ సాధికారతలో ఒక నూతన అధ్యాయానికి నాంది ఏర్పడిందని ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసిన మోడ్రన్ కళాశాల ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూఈ మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సోదరభావం, న్యాయ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని వారు చూపిన మార్గాన్ని అనుసరించడం మనందరి బాధ్యత.ఈ సందర్భంగా అందరూ వారి స్ఫూర్తిని స్మరించుకుంటూ, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై. పద్మజ , డాక్టర్ ఎన్వి రమణ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయులకు ఘన నివాళిని అర్పించారు.

## శ్రీ వివేకానంద స్కూల్‌లో ఘనంగా ఆన్యూయల్ డే వేడుకలు.చూపరులను అబ్బురపరిచిన చిన్నారుల నృత్యాలు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

రామచంద్రపురం, ఏప్రిల్ 13 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గల శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆన్యూయల్ డే, గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈమేరకు పసలపూడి శ్రీ వివేకానంద స్కూల్ సిఐఎస్ఇ క్యాంపస్‌లో భారీ సంఖ్యలో హాజరైన విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ముఖ్యఅతిథిలతో వైభవంగా నిర్వహించారు. దీంతో ఎక్కడ నిర్వహించిన కార్యక్రమం విజయవంతం అయిందిఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తో నిర్వహించిన నాటికలు, పాటలు, నృత్యాలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించాగా ఆహూతులను అబ్బురపరిచాయి.ఈసంర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకుంటుంది.పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. హెచ్. శైలుష మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. డైరెక్టర్, కరస్పాండెంట్ బి.ఎ.ఎస్. సరోజిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ జి. వెంకట నవీన్ తేజ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.






# జనసేన కార్యకర్త కులం పేరుతో పౌరుష పదజాలంతో దూషణ

**అవమానం జరిగిందంటూ గొల్లపాలెం పోలిస్టేషన్ లో పిర్యాదు**
**కాజులూరులో కలకలం రేపిన కులదూషణ సంఘటన**
**బాధిత మహిళలలకు అండగా కుల సంఘాలు**
**పార్టీ సిద్దతాలకు విరుద్ధంగా కార్యకర్త ప్రవర్తన పై పలువురు అసహనం**
**నిగ్గు తేల్చాలంటూ బాధితులు డిమాండ్**







కాజులూరు , ఏప్రిల్ 13( శ్రీచక్ర)న్యాయం కోసం వెళ్లిన ఇద్దరు మహిళలను ఒక జనసేన కార్యకర్త కులం పేరుతో పౌరుష పదజాలంతో దూషించిన సంఘటన గొల్లపాలెం పోలిస్టేషన్ లో చోటుచేసుకుంది. దీంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం కాజులూరు మండలంలో కలకలం రేపుతోంది.ఈమేరకు బాధిత మహిళలు ఇద్దరూ కాజులూరు గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త అన్యం శ్రీరామచంద్రమూర్తి పై కులదూషణ ఆరోపణలు చేస్తూ గొల్లపాలెం పోలిస్టేషన్ లో తమకు న్యాయం చేయాలని పిర్యాదు చేశారు.దీంతో విషయం తెలిసుకున్న కుల సంఘాల నాయకులు సైతం బాదిత మహిళలకు అండగా నిలిచారు.వివరాలు ఇలా ఉన్నాయి.మండల కేంద్రమైన కాజులూరులో ముగ్గురు వ్యక్తులు కలిసి నిర్వహిస్తున్న వ్యాపారంలో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ సన్నపు లక్ష్మి (ఎస్సీ-మాల), ఆకుల నాగదేవి అనే ఇద్దరు మహిళలు కాజులూరు కు చెందిన అన్యం శ్రీరామచంద్రమూర్తిని ఆశ్రయించారు. సమస్యకు పరిష్కారం చూపాల్సిన ఆయన మహిళను అగౌరవ పరుస్తూ కులం పేరుతో దూషిస్తూ, అసభ్య పదజాలంతో తమతో మాట్లాడి మహిళలమని చూడకుండా తమ మనోభావాలు దెబ్బతినే విధంగా అవమానించాడని ఇరువురు మహిళలు ఆరోపిస్తున్నారు.బాధితుల తెలియజేసిన వివరాల ప్రకారం మా సమస్య చెప్పుకోడానికి వెళ్లగా ‘మాలోడు గొడవలు నేను తీర్చను ఇక్కడి నుంచి వెళ్లిపోండి అంటూ దురుసుగా ప్రవర్తించడంతో మేము ప్రశ్నించగా మరింతగా తమపై కులం పేరుతో దారుణంగా దూషించాడని అని సన్నపు లక్ష్మి మీడియా ముందు వాపోయింది. మహిళలమని కూడా గుర్తించకుండా తక్కువ చేసి మాట్లాడాడని ఆకుల నాగదేవి సైతం ఆరోపింది.ఉహించని ఈఘటనతో తీవ్ర మనోవేదనకు గురైన వీరు శనివారం రాత్రి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐ మెహన్ కుమార్ కు విషయం తెలియజేసి ఆ ఇద్దరు మహిళలు లిఖిత పూర్వకంగా శ్రీరామచంద్ర మూర్తిపై ఫిర్యాదు చేసారు. జరిగిన అవమానాన్ని పూర్తిగా వివరించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.మీడియాతో మాట్లాడిన బాధితులు, జరిగిన విషయాన్ని బాధిత మహిళలు ఇద్దరూ మీడియాతో మాట్లాడుతూ శ్రీ రామచంద్రమూర్తి వాడిన పదజాలాన్ని చెప్పలేకపోతున్నామని. అంత అవమానకరంగా మాట్లాడాడని పేర్కొన్నారు. ఒక నాయకుడి వద్దకు న్యాయం కోసం వెళ్లి ఇలాంటి అనుభవం ఎదురవుతుందని ఊహించలేదంటూ కన్నీళు పెట్టుకున్నారు. మహిళల మనికూడా కనీస గౌరవం ఇవ్వపోగా కులం పేరుతో పౌరుష పదజాలంతో విరుచుకుపడ్డారని అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈవిషయంలో పోలీసులు నిగ్గు తేల్చాలని బాధితులు డిమాండ్ చేశారు.దళిత సంఘాల నేతలు బాధితులకు మద్దత్తు.ఈ ఘటనను తెలుసుకున్న దళిత సంఘాల నేతలు తీవ్రంగా స్పందించి బాధితమహిళలకు అండగా నిలిచి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, కులదూషణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంచి ఆశయాలు సిద్ధాంతాలతో పార్టీ పెట్టి ప్రజలు మన్నంలో పొందుతున్న తరుణంలో ఇలాంటి నేతల కారణంగా పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉందని దళిత సంఘం నేతలు పేర్కొన్నారు .అలాగే కుల దూషణకు పాల్పడిన అన్యం శ్రీరామచంద్రమూర్తి అనే వ్యక్తిని ముందు జనసేన పార్టీ అధిష్టానం నుంచి సస్పెండ్ చేయాలని, ఏనుగు పల్లి కృష్ణ తదితర దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.పార్టీ సిద్దతాలకు విరుద్ధంగా కార్యకర్త ప్రవర్తనపై పలువురు పార్టీ శ్రేణులు అసహనం.మండల కేంద్రమైన కాజులూరులో జరిగిన ఈ సంఘటనపై రామచంద్రపురం నియోజవర్గంలో పరువు పార్టీ శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం తప్ప మరో ఏపదవిలేని వ్యక్తి జనసేన పార్టీ కార్యకర్తగా ఉంటూ కూటమి ప్రభుత్వం తరపున ప్రజలకు సేవలు చేయడంలో తప్పులేదు కాని అదే అదునుగా సమాజంలో చట్టాన్ని గౌరవించకుండా కులం పేరుతో మహిళలని చూడకుండా వారిని దూషించడాన్ని పలువురు ఆపార్టీ శ్రేణులు సైతం ఈ విషయంలో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మంచి సిద్ధాంతాలు ఆశయాలతో పార్టీ పెట్టగా పవన్ సిద్ధాంతాలకు అనుగుణంగా నూటికి నూరు శాతం పవన్ అభిమానులు నేటికీ కూడా పాటిస్తూ పలాపేక్ష లేకుండా పార్టీ కోసం పాటుపడుతున్న వ్యక్తులను ఇప్పటికీ చూస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటన జరగటం యాదృచ్ఛిక మాలేక కావాలనే చేశారనేది పార్టీ పెట్టినప్పటి నుండి ఉన్న జనసైనికులు మీమాంసలో ఉన్నారు.నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు: పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి. కాజులూరు లో జరిగిన ఈ సంఘటనపై రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ నిజనిర్ధారమ కమిటీ ని వేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాజులూరులో జరిగిన సంఘటన కేవలం ప్రసారం మాధ్యమంలోనే చూసి తెలుసుకోవడం జరిగిందని అన్యం శ్రీరామచంద్రమూర్తి అనే జనసేన కార్యకర్తకు పార్టీలో ఏ విధమైన పదవి లేదని స్పష్టం చేశారు.పార్టీలో అతను 2019లో తనతో సఖ్యతగా ఉండేవారని, పార్టీ పరంగా ఏ పని చేసిన ముందుగా తనతో సంప్రదించి చేసేవారని, అయితే రాను రాను తన ప్రమేయం లేకుండానే తన ఇష్టానుసారంగా పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా మండల పరిధిలో కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియామకం చేసిన ఇన్చార్జి పదవీలో ఉన్నప్పటికీ నేను అతను చేసే కార్యక్రమాలకు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ మంచి ఆశయాలు, సిద్ధాంతాలతో పార్టీ పెట్టడం జరిగిందని నాటి నుండి నేటి వరకు నేను కూడా అదే సిద్ధాంతాలను ఫాలో అవుతూ నియోజకవర్గంలో పలువురు జనసైనికులు సహకరించక పోయినా ముందుకు వెళుతున్నానని స్పష్టం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఇక్కడ జరిగిన సంఘటన తనకు ఆవేదన కలిగించిందని, నిజంగా అలాగే జరిగి ఉంటే తాను తాను ఈ సంఘటన కచ్చితంగా ఖండిస్తున్నానని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అలాగే మండలంలో నలుగురు జనసేన నాయకులతో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఈసందర్భంగా ఇన్చార్జి చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర వ్యాసరచన పోటీ విజేతలు





మార్కాపురం ఏప్రిల్ 13 ( శ్రీ చక్ర)మార్కాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్136 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మార్కాపురం మండల శాఖ మరియు తర్లపాడు మండల శాఖ సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర అంశంపై వ్యాసరచన పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నందు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొనడం అయినది వీరిలో 3-5 తరగతుల విభాగంలో మొదటి బహుమతి కే సుదీక్ష మున్సిపల్ ఉన్నత పాఠశాల వెంకటేశ్వర స్కూల్ ద్వితీయ బహుమతి కె అక్షత్ కుమార్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బోడపాడు మూడవ బహుమతి కే అనంతలక్ష్మి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మిర్జా పేట కన్సోలేషన్ బహుమతి కింద బి బ్లెస్సి ఎంపీపీ ఎస్ దరిమడుగు డి కరిష్మా ఎంపీపీ ఎస్ భూపతి పల్లి యు రాజకుమారి ఎంపీపీ ఎస్ తిప్పాయపాలెం ఎం నవ్య ఎంపీపీ ఎస్ సూరేపల్లి 6-7 తరగతుల విభాగంలో మొదటి బహుమతి షేక్ సబీహన్ జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ మార్కాపురం ద్వితీయ బహుమతి ఏ ఎల్ శ్రీ ప్రీతం ఎంపీ యుపిఎస్ నికరంపల్లి తృతీయ బహుమతి షేక్ షహనా మునిసిపల్ హై స్కూల్ వెంకటేశ్వర కన్సోలేషన్ బహుమతుల కింద సిహెచ్ పూజిత జడ్పీహెచ్ఎస్ ధరిమడుగు కే మనీషా జెడ్పిహెచ్ఎస్ మిర్జా పేట 8-9 తరగతుల విభాగంలో మొదటి బహుమతికొమ్ము వెంకట రాఘవ జడ్పిహెచ్ఎస్ గజ్జలకొండ ద్వితీయ జెస్సి ఏపీ మోడల్ స్కూల్ మిట్టమీద పల్లి డి మోక్ష నవోదయ పాఠశాల వీరికి ఈనెల 14వ తేదీన స్థానిక ప్రెస్ క్లబ్ నందు నిర్వహించు అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు సంఘ నాయకుల ద్వారా బహుమతులు అందజేయబడును ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎర్రయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి సిహెచ్ గాలయ్య ఉపాధ్యాయ వాణి కన్వీనర్ యూసఫ్ షరీఫ్ మండల శాఖ అధ్యక్షులు అక్కల నారాయణ ప్రధాన కార్యదర్శి తూంపాటి వెంకటరమణ సంఘ నాయకులు బి రాజా రమేష్ కే రామకృష్ణారెడ్డి పి శివ ఎం హనుమంతరావు జి రమేష్ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఆదిశేషు బొప్పరాజు డి శ్రీనివాసులు కే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# తిరుచానూరు పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

తిరుపతి,తిరుచానూరు పోలీసు స్టేషన్ ముందు సోమవారం నాడు ఉద్రిక్తత నెలకొంది. పద్మావతి అమ్మవారు ఆలయం వాహన బేరర్లపై దాడి కేసులో 19 మందిపై కేసు నమోదు చేసారు. అయితే, తమ వారిపై అక్రమంగా పోలీసులు కేసులు నమోదు చేశారంటూ మహిళలు నిరసనకు దిగారు. పోలీసు స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించిన వైనం. కేవలం రాజకీయ కక్షలతోనే తమవారిని వేధిస్తున్నారంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్.. ఎస్పీ డౌన్ డౌను అంటూ నినాదాలు చేసారు. కక్షపూరితంగానే తమ వారిపై కేసులు నమోదు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే నాని ఆదేశాలతోనే అక్రమంగా అరెస్టులు అని ఆరోపించారు. ముందుగా దాడి చేసిన వారిపై ఎందుకు కేసు నమోదు చేయలేదంటూ పోలీసులను నిలదీసారు. ఫిర్యాదు వచ్చిన వారినే అరెస్టు చేయడం ఏమిటం టూ ప్రశ్నించారు. వాహనాల రాకపోకలకు అడ్డంగా బైఠాయించి, పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు

# అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతిఒక్కరికీ ఆదర్శం

## అంబేద్కర్ ఆశయాల సాధనకు మోదీ ప్రభుత్వం కృషి
## ఆ మహనీయుని జయంతిని ఘనంగా నిర్వహించాలి
## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి పిలుపు



మార్కాపురం ఏప్రిల్ 13 ( శ్రీ చ(క్ర)మార్కాపురం అమరావతి, ఏప్రిల్ 14:× భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు అందరం ఘనంగా నివాళులు అర్పిద్దామని కోరారు, దేశ నిర్మాణంలో అంబేద్కర్ గారి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజంలో బలంగా నాటిన గొప్పనేత అంబేద్కర్ అని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా మాత్రమే కాకుండా, ఆధునిక భారతానికి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. మహిళల హక్కులు, కార్మికుల సంక్షేమం, విద్యా విస్తరణ, సామాజిక సమానత్వం వంటి రంగాల్లో ఆయన చూపిన దిశ దేశ అభివృద్ధికి బలమైన పునాది వేసిందని వివరించారు. అంబేద్కర్ విజన్ "సమాన అవకాశాలు ? సమగ్ర అభివృద్ధి" అనే లక్ష్యంతో కూడుకున్నదని పేర్కొన్నారు. కుల వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ గౌరవంతో జీవించే సమాజాన్ని నిర్మించాలనే ఆయన కల నేటికీ ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. "శిక్షణ, సంఘటితం, ఆందోళన" అనే ఆయన ఇచ్చిన మంత్రం యువతకు మార్గదర్శకంగాఉందని తెలిపారు.ప్రధానినరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం, పారదర్శక పరిపాలన, పేదల సంక్షేమం వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

# అబద్దపు ప్రచారం చేస్తున్న వైకాపా నేతలు

విజయవాడ ,మావిగన్ అంటే తెలుగు అర్థం వైసీపీ నాయకులు చెప్పగలరా. అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చవుతుందని, 'మావిగన్'కు అసలు ఖర్చే ఉండదని వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న అబద్ద ప్రచారం అని రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య కొట్టిపారేసారు. జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదన "సగం పిచ్చి" అయితే, 'మావిగాన్' అనేది "పూర్తి పిచ్చి" కి సంకేతం. అమరావతి అంటే సిఆర్డిఏ పరిధి మొత్తం. అమరావతి అంటే 29 గ్రామాలు మాత్రమే కాదు. సి ఆర్ డి ఏ హద్దులు ముందు జగన్మోహన్ రెడ్డి తెలుసుకోవాలి. విజయవాడ రైల్వే స్టేషన్ (1888), గన్నవరం విమానాశ్రయం (1940), విజయవాడ బస్ స్టేషన్ (1990)లో నిర్మాణం జరిగాయి. బ్రిటీష్ కాలంలో జరిగిన నిర్మాణాలను కూడా జగన్ తన ఖాతాలో వేసుకుని మాట్లాడుతున్నాడు . అమరావతి రాజధానిగా రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన రాజముద్ర అమరావతి రాజధాని. దానిని మార్చటం జగన్ వల్ల కాదు. మావిగన్ ఏ భాష ముందుగా వైసిపి నాయకులు చెప్పి మాట్లాడాలి. మచిలీపట్నం వంటి సముద్ర తీర ప్రాంతాల్లో , తుఫాను ప్రభావితం ప్రాంతాలలో రాజధాని పెట్టడం సాధ్యపడదు . 1977 దివిసీమ తుఫాను వంటి చేదు అనుభవాలు జగన్ ముందు తెలుసుకోవాలి. మచిలీపట్నంలో రాజధాని పెట్టాలి అంటున్న జగన్ గానీ, మాజీ మంత్రి పేర్ని నాని కానీ ఒక ఎకరం భూమి మచిలీపట్నంలో సేకరించగలరా?? అమరావతికి 3.6 లక్షల కోట్లు ఖర్చవుతుందనేది తప్పుడు ప్రచారం . ఇప్పటివరకు 54 వేల కోట్లకు మాత్రమే టెండర్లు పిలిస్తే సుమారు 50 వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం 3.30 లక్షల కోట్లు అప్పు చేసింది. నవరత్నాలకు 2.70 లక్షల కోట్లు ఖర్చు చేస్తే, మిగిలిన నిధుల లెక్క వైసిపి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పాలి . అమరావతి కేవలం 29 గ్రామాలకు సంబంధించింది కాదు. ఇది 1.10 కోట్ల జనాభా ఉన్న విజయవాడ-గుంటూరు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన ప్రాంతం . రాష్ట్ర ఆర్థిక వృద్ధికి "అక్షయ పాత్ర" అమరావతి ప్రాంతం . రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా చంద్రబాబు ప్రభుత్వం చూస్తుంది . వైసీపీ నాయకుల, వైసీపీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల ఉత్సవం ప్రారంభం

తిరుపతి ,శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ భాష్యకార్ల (శ్రీ రామానుజాచార్యులు) ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 21న భోగి తేరు, ఏప్రిల్ 22న సాత్తుమొర, ఏప్రిల్ 23న గంధపొడి ఉత్సవం నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం భాష్యకార్ల వారికి బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో, సాయంత్రం పెద్ద వీధి ఉత్సవం వైభవంగా చేపడుతారు. అదేవిధంగా ప్రతిరోజు దివ్యప్రబంధ సేవాకాలం, సాత్తుమొర, ఆస్థానం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు శ్రీనివాస దీక్షితులు, ఆలయ డెప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.లగేజీ కౌంటర్ లో భక్తుల నుండి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి విధుల నుండి తొలగింపుతిరుమలలోని లగేజీ సెంటర్ లో నరసింహారెడ్డి అనే వ్యక్తి భక్తుల నుండి డబ్బులు వసూలు నుండి తొలగించడం జరిగింది.టీటీడీ లగేజీ డిపాజిట్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. భక్తులెవ్వరూ తమ లగేజీ కోసం డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని టీటీడీ తెలియజేస్తోంది.నిబంధనలను అతిక్రమించి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే విజిలెన్స్ కంట్రోల్ నెంబర్ : 9866898630 కు ఫిర్యాదు చేయాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.


# అద్దం పగిలితే ఏంటి.. హెల్మెట్ పెట్టుకుని నడుపుతాం.. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్య సమాధానం!

బస్సు ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకుల తీరు మాత్రం మారడం లేదు. ప్రయాణికుల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దానికి ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ డ్రైవర్ తీరే దానికి ఉదాహరణగా చెప్పొచ్చు. అద్దం పగిలిన బస్సు నడపడమే కాకుండా.. ఇదేంటని ప్రయాణికులు ప్రశ్నిస్తే వారికి నిర్లక్ష్యపు సమాధానమిచ్చాడు. దానికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.శ్రీలక్ష్మీనరసింహ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆదివారం రాత్రి 9.45గంటలకు మార్కాపురం నుంచి



బెంగళూరుకు వెళ్లాల్సి ఉంది. అయితే బస్సు మార్కాపురం కోర్టు కూడలికి వచ్చిన తర్వాత 36 మంది ప్రయాణికులు దాని వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలోనే బస్సు ముందు అద్దం పగిలిపోయి ఉందని ప్రయాణికులు గుర్తించారు. అద్దం లేకుండా ఎలా వెళ్తారని డ్రైవర్లు మస్తాన్, రసూల్‌ను ప్రయాణికులు ప్రశ్నించారు.అందుకు ప్రైవేటు బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంతో అహంకారంగా సమాధానమిచ్చారు. అద్దం పగిలితేనేం? హెల్మెట్ పెట్టుకుని బస్సును నడుపుతామని చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన ప్రయాణికులు డ్రైవర్‌తో వాదనకు దిగారు. ఇంతలో డ్రైవర్ బస్సు స్టార్ట్ చేయడంతో ఇంజిన్ నుంచి శబ్దం తేడాగా వచ్చింది. దీంతో ప్ రయాణికులు వేరే బస్సు ఏర్పాటు చేయాలని మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు విచారణ జరపగా.. రెండు రోజుల క్రితమే ఆ బస్సుకు యాక్సిడెంట్ అయ్యిందని తెలిసింది. దీంతో ఆ బస్సును సీజ్ చేశారు.

# పట్టణ ప్రాంతాల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్




అమరావతి, ఏప్రిల్ 13: పట్టణ ప్రాంతాల్లో ఆస్తి పన్ను బకాయిలపై ఆస్తిపన్ను బకాయిలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 31 మార్చి 2026 నాటికి ఉన్న బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ రాయితీని పొందాలంటే బకాయి మొత్తం(ప్రిన్సిపల్) పూర్తిగా చెల్లించి, మిగిలిన 50 శాతం వడ్డీని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆస్తి పన్ను చెల్లించని వారికి గోల్డెన్ ఛాన్స్ అని చెప్పుకోవాలి.సీడీఎంఏ కమిషనర్ సంపత్ కుమార్ సూచనల మేరకు.. ఈ రాయితీ అమలు ఏప్రిల్ 30, 2026 వరకు మాత్రమే ఉండనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై మాత్రమే 50 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుంది. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వెంటనే వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏప్రిల్ 30, 2026 లోపు ముందస్తుగా మొత్తం చెల్లించేవారికి 5 శాతం అదనపు రాయితీ కూడా లభిస్తుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలోనూ రాయితీ అమలులో ఉండనుంది. పట్టణాభివృద్ధికి పన్నులు చెల్లించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే సమీప మున్సిపల్ కార్యాలయం, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# జగన్, సజ్జల ప్రజల జీవితాలతో చెలగాటమాడారు: హనుమంతరావు

విజయవాడ, ఏప్రిల్ 13: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై టీడీపీ నేత హనుమంతరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత రెండు రోజులుగా సజ్జల అమరావతిపై అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాజధాని అమరావతి నిర్మాణంలో ఒక్క ఇటుక రాయి అయినా వేశారా అని ప్రశ్నించారు. చంద్రబాబు సారథ్యంలో ఇప్పుడు రాజధాని



అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇది చూసి ఓర్వలేక రాజధాని నిర్మాణంలో అవినీతి జరిగిపోతోందని బోగస్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరని టీడీపీ నేత అన్నారు. మూడు ముక్కలాట ఆడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది జగనే అంటూ వ్యాఖ్యానించారు. ప్రజావేదికను ధ్వంసం చేసి విధ్వంసకర పాలనకు జగన్ నాడే శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. జగన్, సజ్జల రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటమాడారన్నారు. ప్రజలు 11తో బుద్ధి చెప్పినా ఇంకా డ్రామాలు ఆడుతున్నారన్నారు. హత్యా రాజకీయాలు, దూషణలను ప్రోత్సహించే జగన్‌కు ప్రజలు మళ్లీ బుద్ధి చెప్పడం ఖాయమని టీడీపీ నేత హనుమంతరావు హెచ్చరించారు.

# విశాఖ - సికింద్రాబాద్ వందే భారత్ కు మరో హాల్ట్, ఆ ౯ ఎక్స్‌ప్రెస్ లు ఇక రెగ్యులర్ గా..!!


రైల్వే శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ రైళ్లకు ఆదరణ పెరుగు తున్న వేళ.. మరింత విస్తరించాలని నిర్ణయించింది. అందులో భాగంగా ప్రస్తుతం విశాఖ నుంచి సికింద్రాబాద్ వరుకు నడుస్తున్న వందేభారత్ కు మరో ప్రధాన స్టేషన్ లో హాల్టింగ్ సౌకర్యాన్ని కల్పించింది. అదే విధంగా ప్రస్తుతం స్పెషల్ రైళ్లుగా నడుస్తున్న తొమ్మిది ఎక్స్ ప్రెస్ లను రెగ్యులర్ రైళ్లుగా మార్పు చేసారు. ప్రయాణీకుల నుంచి వస్తున్న ఆదరణ మేరకు ఈ నిర్ణయాల అమలుకు సిద్దమయ్యారు. రైల్వే స్టేషన్‌లో కూడా ఆగనుంది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. స్థానికుల నుంచి వచ్చిన వినతులను రైల్వేశాఖ దృష్టికి భూపతిరాజు తీసుకెళ్లటంతో.. రైల్వేశాఖ ఈ మేరకు సానుకూలంగా స్పందించింది. దీంతో తాడేపల్లిగూడెం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వందే భారత్ సౌకర్యం అందుబాటులోకి రానుంది. తాడేపల్లిగూడెం కు వందేభారత్ రాకపోకల వేళలను రైల్వే శాఖ అధికారికంగా ప్రకటించనుంది. అదే విధంగా రైల్వేకు సంబంధించి కీలక అంశాలను మంత్రి భూపతిరాజు వెల్లడించారు. గతంలో ఉన్న 9 ప్రత్యేక రైళ్లను ఇప్పుడు రెగ్యులర్ సర్వీసులుగా మార్చినట్లు ప్రకటించారు. సికింద్రాబాద్- అనకా పల్లి (17043/44), చర్లపల్లి - భువనేశ్వర్ న్యూ ఎక్స్‌ప్రెస్ (17067/68) రైళ్లు ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు స్టేషన్లలో ఆగుతాయని తెలిపారు. రెగ్యులర్ ఎక్స్ ప్రెస్ లుగా తొమ్మిది స్పెషల్ ట్రైన్స్ అదే విధంగా చర్లపల్లి - అనకాపల్లి (17045/46), చర్లపల్లి - అ నకాపల్లి (17053/54), కాకినాడ టౌన్ - హిసార్ ఎక్స్‌ప్రెస్ (17 295/96) రైళ్లు తాడేపల్లిగూడెంలో నిలుపుదల సౌకర్యం కలిగి ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల ప్రయాణికుల కోసం తిరుపతి - నరసాపురం (17427/28) రైలు ఆకివీడు, భీమవరం టౌన్, భీమవరం, పాలకొల్లు, నరసాపురం స్టేషన్లలో ఆగుతుందన్నారు. కాకినాడ టౌన్ - లింగంపల్లి (12775/76), కాకినాడ టౌన్ - మైసూర్ ఎక్స్‌ప్రెస్ (17289/90) రైళ్లు తణుకు, భీమవరం టౌన్, ఆకివీడులో నిలుస్తాయని తెలిపారు.

# శ్రీవారి జూలై నెల టికెట్ల షెడ్యూల్ విడుదల : టీటీడీ



హైదరాబాద్,ఏప్రిల్ 12 : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు జూలై నెల కోటాను ఈనెల 18న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20న ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నది. టికెట్లు పొందిన వారు 20 నుంచి 22మధ్యా హ్నం 12గంటల్లోపు నగదు చెల్లిస్తే టికెట్లు మంజూరవుతాయని వివరించింది.కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు 21న ఉదయం 10గంటల కు విడుదలవుతాయని తెలిపింది. వర్చువల్ సేవల దర్శనస్లాట్లను 21న మధ్యాహ్నం 3గంటలకు, అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10గంటలకు, శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటా 23న 11గంటలకు విడుదలవుతాయని పే ర్కొన్నది. ప్రత్యేక ప్రవేశదర్శన కోటాను 24న 10గంటలకు విడుదల చేస్తామని తెలిపింది.

# డ్రగ్స్‌పై పోలీసుల కొరడా.. మత్తు పదార్థాలపై స్పెషల్ డ్రైవ్




ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 12 : జగ్గయ్యపేట నియోజకవర్గంలో మత్తు పదార్థాల నిర్మూలన ధ్యేయంగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో సంచలన విషయాలు వెలుగుచూశాయి. 'డ్రగ్స్ పై దండయాత్ర-2' కార్యక్రమంలో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు.జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు. అనుమానితులుగా గుర్తించిన 112 మందికి యూరిన్ టెస్టులు నిర్వహించగా, అందులో 30 మందికి పాజిటివ్ అని తేలింది. అంటే వీరు డ్రగ్స్ లేదా గంజాయి వంటి మత్తు పదార్థాలను వాడుతున్నట్లు నిర్ధారణ అయ్యింది.'డ్రగ్స్ పై దండయాత్ర-2' కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, విజయవాడ రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జగ్గయ్యపేట సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.మత్తు పదార్థాలకు బానిసలైన వారిని కేవలం నేరస్థులుగా చూడకుండా, వారిని ఆ రొంపి నుంచి బయటకు తీసుకువచ్చేందుకు పోలీసులు మానవీయ కోణంలో చర్యలు తీసుకుంటున్నారు.డ్రగ్స్ పాజిటివ్ అని తేలిన 30 మందిని కౌన్సెలింగ్ నిమిత్తం విజయవాడలోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించనున్నారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యపానానికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో ఈ సందర్భంగా పోలీసులు వివరించారు. నియోజకవర్గంలో గంజాయి, డ్రగ్స్ విక్రయించే ముఠాలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతర నిఘా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు

# ఇరాన్‌పై యుద్ధాన్ని ఆపాలి

అరసవల్లి, ఏప్రిల్ 13 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని వక్తలు డిమాండ్‌చేశారు. ఆదివారం శ్రీకాకుళంలోని ఎన్జీవో హోమ్‌లో ఇరాన్‌పై యుద్ధాన్ని ఖండిస్తూ, ప్రపంచ శాంతిని కోరుతూ జిల్లా పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేవీ జగన్నాథరావు, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు తదితరులు మాట్లాడుతూ మానవజాతి మనుగడకు ప్రమాదకరంగా పరిణమించిన యు ద్ధాన్ని ఖండించారు. నాగరిక సమాజంలో ఆధిపత్యం కోసం, సహజ వనరుల దోపిడీకి యుద్ధాలు చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మిస్కా కృష్ణయ్య, మద్దిల వినోద్‌కుమార్, రామారావు, వెంకటరావు, మహిళా సంఘాల నాయకులు నాగమణి, భానుమతి, గీతారాణి, జోగారావు, దానయ్య, వైకుంఠరావు పాల్గొన్నారు.



# సమ్మర్ స్పెషల్ 'బనానా జ్యూస్'.. తక్కువ పదార్థాలతో ఎక్కువ రుచి..!



మండు వేసవిలో చాలా మంది పండ్లు, జ్యూస్ లు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు రోడ్ సైడ్ ఉన్న జ్యూస్ పాయింట్ల వద్ద వాలిపోతుంటారు. అయితే చాలా జ్యూస్ లు ఉన్నప్పటికీ బానానా జ్యూస్ చాలా ప్రత్యేకం. వేసవిలో బనానా జ్యూస్ చాలా రుచిగా ఉంటుంది. అయితే బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే బానానా జ్యూస్ కాకుండా ఇంట్లోనే ఈజీగా బనానా జ్యూస్ తయారు చేసుకోవచ్చు. అందుకు కావాల్సిన పదార్థాలు.. తయారీ విధానం ఇక్కడ చూడండి.. సమ్మర్ స్పెషల్ బనానా జ్యూస్ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. అరటిపండ్లు రెండు, పాలు ఒక కప్పు, చక్కెర రెండు టేబుల్ స్పూన్ లు, ఐస్ క్యూబ్స్ నాలుగు, యాలకుల పొడి చిటికెడు అంతే కేవలం ఐదు పదార్థాలతోనే సూపర్ టేస్టీ బానానా జ్యూస్ తయారు చేసుకోవచ్చు. ఇక బనానా జ్యూస్ తయారీ విధానం చూస్తే.. ముందుగా అరటి పండ్లను తొక్క తీసి ముక్కలుగా చేయండి. ఆ తర్వాత మిక్సీ గిన్నెలో అరటి ముక్కలు వేయాలి. అందులోనే తగినన్ని పాలు పోయాలి. ఇప్పుడు ఆ రెండింటినీ మిక్సీ పట్టుకోవాలి. ఆ తర్వాత ఆ మిశ్రమంలో ఐస్ క్యూబ్స్, యాలకుల పొడి వేసి మళ్లీ బ్లెండింగ్ చేసుకోవాలి. ఇప్పుడు మరోసారి జ్యూస్ మెత్తగా అయ్యేంత వరకూ బ్లెండింగ్ చేసుకోవాలి. ఆ తర్వాత జ్యూస్ ను గ్లాస్ లోకి తీసుకోవాలి. అంతే సూపర్ టేస్టీ బనానా జ్యూస్ రెడీ అయినట్టే.. మీరూ ఇలా ట్రై చేయండి..

# రోజూ గుప్పెడు గింజలు తినండి.. షుగరు, బీపీ పూర్తిగా కంట్రోల్...!!



పలు రకాల గింజలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అందులో ప్రధానమైనవి గుమ్మడి గింజలు. వీటి లో ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటి ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుమ్మడి గింజల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడి గింజలు మొక్క ఆధారిత ప్రోటీన్ ను మనకు అందిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల వెన్నెముక బలంగా తయారవ్వడంతో పాటు కండరాల మరమ్మత్తు కూడా సక్రమంగా జరుగుతుంది. అయితే వీటిని అధికంగా తీసుకుంటే మాత్రం కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వీటిని ఎక్కువగా ఎవరు తినకూడదు వంటి విషయాలపై నిపుణలు స్పష్టత ఇస్తున్నారు. ః జీగుమ్మడికాయ గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన పోషకాలను ఇచ్చే మంచి ఆహారం. ఇక గుమ్మడి గింజలను నేరుగా స్నాక్స్ గా తినవచ్చు. సలాడ్లలో కూడా వీటిని కలుపుకొని తీసుకోవచ్చు. ఇక సూప్ లలో కూడా గుమ్మడి గింజలు వేసుకొని తినవచ్చు. స్మూతీస్ లో కూడా గుమ్మడి గింజలను తీసుకోవచ్చు. గుమ్మడి గింజలను రోజు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల గుమ్మడి గింజల్లో ఉండే పోషకాలు మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గుమ్మడి గింజలలో సంవృద్ధిగా ఉండే పోషకాలు ఇవే గుమ్మడి గింజలలో మోనో అన్ శాచ్యురేటెడ్, పాలి అన్ శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ కే, విటమిన్ ఈ, విటమిన్ బి కాంప్లెక్స్ గుమ్మడి గింజలలో లభిస్తాయి. మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, కాపర్ వంటి ఖనిజాలు గుమ్మడి గింజల్లో సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడి గింజలు శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించే యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఆరోగ్యానికి ప్రయోజనాలు... వీరికి పరిమితం ఇక ఇన్ని పోషకాలు ఉన్న గుమ్మడి గింజలను మనం ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గుమ్మడి గింజల్లో ఉండే జింక్, మెగ్నీషియం మెదడు ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. గుమ్మడి గింజల్లోని ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మెలటోనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది మంచి నిద్రకు ఉపకరిస్తుంది. గుమ్మడి గింజలు ఎక్కువ సేపు మన ఆకలిని తీర్చడానికి దోహదం చేస్తాయి. మన బరువును నియంత్రించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. గుమ్మడి గింజలు ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటాయి. ఈ కొవ్వులు కీళ్లను దృఢంగా చేయడంతో పాటు వాపు, నొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తాయి. కనుక నడుము నొప్పితో బాధపడే వారు ఈ గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అయితే గుమ్మడి గింజలను అలర్జీలు ఉన్నవారు, బీపీ ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, జీర్ణ సమస్యలు ఉన్నవారు, కొన్ని రకాల మందులు వాడేవారు తీసుకోకూడదు.

# చియా సీడ్స్ తీసుకుంటున్నారా – అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!



కాల్షియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాల కారణంగా ఈ విత్తనాలు మన ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మన చర్మానికి కూడా మేలు చేస్తాయి. వీటిని చాలా మంది రాత్రిపుట నీటిలో నానబెట్టి ఉదయాన్నే తింటారు. కానీ, వీటిని పాలలో నానబెట్టి తింటే రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు



!చియా గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఫైబర్‌తో సహా అనేక పోషకాలతో సమృద్ధిగా ఉండే విత్తనం. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, కాల్షియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. చియా విత్తనాల వినియోగం ఈ మధ్య కాలంలో బాగా పెరిగింది. అనేక మంది ఆరోగ్య ప్రయోజనాల కోసం చియా విత్తనాలన తీసుకుంటున్నారు. అయితే.. చియా విత్తనాల తో ఎన్ని రకాలుగా మేలు జరుగుతుందో.. అదే సమయంలో తీసుకోవాల్సిన పరిమితి గురించి నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు చియా ఎంత తీసుకోవాలి... ఏ విధంగా తినాలో సూచనలు చేస్తున్నారు. ఫైబర్‌తో సహా అనేక పోషకాలతో సమృద్ధిగా ఉండే చియాను విదేశీ విత్తనంగా పరిగణిస్తారు. ఈ విత్తనాలను సాల్వియా హిస్పానియా అనే మొక్క నుండి తీసుకుంటారు. ఫైబర్ తో పాటు ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు,

చెబుతున్నారు. చియా విత్తనాలను తినడానికి ముందు వాటిని 10-15 నిమిషాలు నానబెట్టాలి. వాటిని నానబెట్టిన తర్వాత తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. చియా గింజలు తిన్న తర్వాత పుష్కలంగా నీరు తాగాలి. ంఆరోగ్య పరంగా ప్రయోజనాలు కాగా, మొదటిసారి చియా విత్తనాలను తింటుంటే తక్కువ పరిమాణంలో తినడం మీ ఆరోగ్యానికి మంచిది. ఒక రోజులో 1 నుండి 2 చెంచాల చియా గింజలు మాత్రమే తీసుకోవాలి. చియా విత్తనాలు చల్లదనాన్ని కలిగి ఉంటాయి. ఇది కడుపుని ఎక్కువసేపు చల్లగా ఉంచుతాయి. అంతేకాకుండా, హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడంలో కూడా ఉపయోగపడతాయి. చియా గింజలు ఫైబర్‌తో సమృద్ధిగా ఉంటాయి. కాబట్టి ఇది మలబద్ధకం, ఆమ్లత్వం వంటి కడుపు సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది. చియా విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మన గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇది రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతాయి. చియా విత్తనాలు డయాబెటిక్ రోగులకు ఒక వరం లాంటివి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇవి డయాబెటిస్‌ను నియంత్రించడంలో సహాయపడుతాయి.

# గోరువెచ్చటి నీటిలో చిటికెడు ఉప్పు, చిటికెడు చక్కెర తీసుకోండి చాలు






వేసవి కాలంలో వడదెబ్బ, డీహైడ్రేషన్, అతిసారం, కడుపు సంబంధిత ఇన్ఫెక్షన్లు, నీరసం, జ్వరం వంటివి సాధారణం. దీనికి సకాలంలో చికిత్స అందించకపోతే కొన్ని సందర్భాల్లో ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. అకస్మాత్తుగా నీరసంగా లేదా వడదెబ్బ లక్షణాలతో బాధపడుతుంటే ఈ చిట్కా ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఎక్కువసేపు ఎండలో ఉండటం, తీవ్ర శారీరక శ్రమ వంటివి వడదెబ్బకు దారి తీస్తాయి. ప్రారంభ దశలో డీహైడ్రేషన్ లేదా వడదెబ్బకు ఉప్పు, పంచదార మిశ్రమం అత్యంత ప్రభావవంతమైన సహజ నివారణలలో ఒకటి. ఉప్పు (సోడియం క్లోరైడ్), పంచదార (గ్లూకోజ్) నీటిలో కలిసినప్పుడు, ప్రభావవంతమైన ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఒఆర్ఎస్) గా పనిచేస్తాయి. ఇది శరీరం ద్రవాలు, ఎలక్ట్రోలైట్లను వేగంగా గ్రహించడానికి సహాయపడుతుంది. సోడియం నీటిని నిలుపుకొని ద్రవ సమతుల్యతను కాపాడుతుంది, గ్లూకోజ్ చిన్న ప్రేగులలో నీరు, సోడియం రెండింటి శోషణను పెంచుతుంది. ఈ సాధారణ మిశ్రమం కోల్పోయిన ఎలక్ట్రోలైట్‌లను తిరిగి నింపుతుంది. డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. రక్తపోటును స్థిరీకరిస్తుంది. మరిన్ని కనుగొనండి ఉప్పును చక్కెర ఉప్పు పంచదార" అధిక వేడి లేదా ఎండలో ఎక్కువగా చెమట పట్టినప్పుడు, శరీరం నీటితో పాటు సోడియం, పొటాషియంతో సహా ముఖ్యమైన ఎలక్ట్రోలైట్‌లను కోల్పోతుంది. ఉప్పు శరీరంలో సోడియం స్థాయిలను తిరిగి నింపడానికి సహాయపడుతుంది. ఇది నాడీ పనితీరుకు, ద్రవ సమతుల్యతకు కీలకం. సోడియం లేకపోతే, కణాలు తగినంత నీటిని గ్రహించలేవు, డీహైడ్రేషన్ మరింత తీవ్రమవుతుంది. పంచదార (గ్లూకోజ్) శరీరం నీరు, ఉప్పును మరింత సమర్థవంతంగా గ్రహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉప్పు, పంచదార నీటిలో కరిగినప్పుడు, అవి ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఒఆర్ఎస్) ను ఏర్పరుస్తాయి. ఇది ప్రేగులలో వేగంగా శోషణకు సహాయపడుతుంది. వడదెబ్బ అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే ఒఆర్ఎస్ ప్యాకెట్‌లలో గ్లూకోజ్, ఎలక్ట్రోలైట్‌లు రెండూ ఉండటానికి ఇదే కారణం. ఉప్పు, పంచదార కలిపి తీసుకోవడం ద్వారా శరీరం రీహైడ్రేట్ అవ్వడమే కాకుండా, కండరాల తిమ్మిర్లు, తలతిరగడం, అలసట వంటి వడదెబ్బ ప్రారంభ లక్షణాలను నివారించడంలో సహాయపడుతుంది. సోడియం కండరాల పనితీరుకు మద్దతు ఇస్తుంది, గ్లూకోజ్ శక్తిని అందిస్తుంది. ఎండలో తిరిగినప్పుడు నీరసంగా లేదా బలహీనంగా అనిపించే వారికి ఈ మిశ్రమం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. వడదెబ్బ తగిలినప్పుడు ద్రవాలు కోల్పోవడం వల్ల రక్తపోటు పడిపోవచ్చు. ఉప్పు శరీరంలో నీటిని నిలుపుకోవడంలో సహాయపడుతుంది, రక్త పరిమాణానికి మద్దతు ఇస్తుంది, రక్తపోటులో ఆకస్మిక తగ్గుదలను నివారిస్తుంది. పంచదార తక్షణ శక్తిని అందిస్తుంది, రక్త ప్రసరణను, మెదడు పనితీరును పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఇది మూర్ఛపోవడం, గందరగోళం వంటి ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. వడదెబ్బ ప్రారంభ లక్షణాల కోసం ఒక ప్రభావవంతమైన ఇంటి నివారణను తయారు చేయడానికి, ఒక లీటరు స్వచ్ఛమైన నీటిలో ఆరు టీస్పూన్ల పంచదార, అర టీస్పూన్ ఉప్పు కలపాలి. ఈ ఇంట్లో తయారుచేసిన ఒఆర్ఎస్ ను నెమ్మదిగా సేవించడం వల్ల శరీరం రీహైడ్రేట్ అవుతుంది. వేసవి సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడానికి ఇది త్వరగా, తక్కువ ఖర్చుతో కూడుకున్న ఓ చక్కటి పరిష్కారం.

## మద్యం అలవాటు కంట్రోల్ చేసుకోవాలనుకుంటే, ఇలా ట్రై చేయండి..!!

మద్యం విషం కంటే తక్కువ కాదు. ఇది స్లో పాయిజన్ లాంటిది. ఒక్కసారి ఇది శరీరంలోకి వెళితే దీని ప్రభావం వారం రోజుల వరకూ ఉంటుంది. ఈ ఒక్క అలవాటు మీ ఆయుష్షును తినేస్తుంది. ఆర్థిక పరిస్థితిని ఛిద్రం చేస్తుంది. మీ శరీరాన్ని రోగాలకు నిలయం చేసే ఈ అలవాటును మానుకోవాల్సిన అవసరం ఉంది. మోతాదుకు మించి మద్యం సేవిస్తే.. అది ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణా లను దెబ్బ తీస్తుంది. మరి దీన్ని కంట్రోల్ చేయడం పైన నిపుణులు కొన్ని సూచనలు చేస్తు న్నారు. క్రమేనా మద్యం నియంత్రణతో పాటుగా దూరం కావటం కోసం మేలు చేసే విధానాలను సూచిస్తున్నారుమద్యం సేవించేవారి వయసు 20 కావచ్చు. 80 కావచ్చు. ఎఫెక్ట్ మాత్రం ఒకేలాగే ఉంటుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. మద్యం కడుపులోకి వెళ్లినపుడు కాలేయం ఇతరత్రా శరీర విధుల ను ఆపేసి దీనినే జీర్ణం చేసేందు కు ప్రయత్నిస్తుంది. మోతాదుకు మించి మద్యం సేవిస్తే.. అది ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తుంది. మరి దీన్ని కంట్రోల్ చేయడం ఎలా అంటే.. నిపుణులు కొన్ని సూచనలు, చిట్కాలు అందిస్తున్నారు. మద్యం అలవాటు కంట్రోల్ కావాలంటే.. అది తాగేందుకు మీకు మీరే పరిమితి పెట్టుకోవాలి. రోజుకు పురుషులు 2 డ్రింక్స్ (60 ఎమ్ఎల్ స్పిరిట్, 650 ఎమ్ఎల్ బీర్), మహిళలు 1 డ్రింక్‌కు మించకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఇలా పరిమితిగా మద్యం సేవిస్తే.. అది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గిస్తుంది. మద్యం సేవస్తున్నట్లయితే.. ప్రతి డ్రింక్ తర్వాత ఒక గ్లాస్ నీరు తాగడం అలవాటు చేసుకోండి. ఇలా చేయడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు, ఆల్కహాల్ తీసుకోవడాన్ని కూడా తగ్గించవచ్చు. మాయో క్లినిక్ ప్రకారం ఇలా నీరు తాగడం కాలేయ ఒత్తిడిని తగ్గిస్తుందని చెబుతున్నారు. క్రమేణా అలవాటు దూరం కావాలంటే కాగా, ఖాళీ కడుపుతో మద్యం సేవిస్తే.. అది రక్తంలోకి వేగంగా శోషణం అవుతుంది.

# మజ్జిగలో ఇవి కలిపితే అమృతమే



వేసవిలో చల్లని మజ్జిగ ఎంతో హాయినిచ్చే పానీయం. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పెరుగులో కొద్దిగా నీరు కలిపి, తేలికగా చిలికితే మజ్జిగ సిద్ధమవుతుంది. రుచిగా ఉండటమే కాకుండా, శక్తివంతమైన ఆరోగ్య ప్రదాయిని కూడా. మజ్జిగలో పుదీనా కలుపుకోవడం శరీరానికి చల్లదనాన్నిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, వేసవిలో వచ్చే కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. కొత్తిమీర చట్నీ జోడించడం వల్ల దాని రుచి పెరుగుతుంది, ఆకలి కూడా వృద్ధి చెందుతుంది. జీలకర్ర, నల్ల ఉప్పు కలుపడం ద్వారా గ్యాస్ట్రిక్, అలసట, కడుపు నొప్పి వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మజ్జిగను క్లినికల్ న్యూట్రిషన్, ఫ్లూయిడ్ డైనమిక్స్ ఆధారంగా ఇతరత్రా వాటి కంటే మెరుగైన ప్రభావం చూపుతుంది. తీవ్రమైన వేసవి నెలల్లో అధిక చెమట వలన ప్లాస్మాలోని సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి కీలక ఎలక్ట్రోలైట్లు తగ్గుతాయి. మజ్జిగ అనేది అత్యంత క్రియాత్మకమైన, ఐసోటోనిక్ బయోడ్రింక్ గా ఉపయోగపడుతుంది. మరిన్ని కనుగొనండి వంటకాలు వంట పుస్తకాలు. షుగరు, బీపీ పూర్తిగా కంట్రోల్...!!" ఇది మానవ శరీరంలోని ద్రవాల ఆస్మోలారిటీని సహజంగా పోలి ఉంటుంది. లాక్టిక్ యాసిడ్ డైరీ మ్యాట్రిక్స్‌ను జీవ రసాయనికంగా మారుస్తుంది. ఇది పాల ప్రోటీన్లు, లాక్టోజ్‌లను పాక్షికంగా హైడ్రోలైజ్ చేసి, అమైనో ఆమ్లాలు, రైబోఫ్లేవిన్, కాల్షియం లభ్యతను పెంచుతుంది. అలాగే, శరీరం ఈ పోషకాలను తక్కువ శక్తితో గ్రహిస్తుంది, ప్రయోజనకరమైన ప్రోబయోటిక్‌లను కూడా అందించే సామర్థ్యం మజ్జిగకు ఉంది. శరీరాన్ని త్వరగా చల్లబరచడంలో మజ్జిగ అద్భుతంగా పని చేస్తుంది, తక్షణ శక్తిని అందిస్తుంది. వేసవిలో దాహాన్ని తీర్చడానికి, శరీరాన్ని చల్లగా ఉంచడానికి జీలకర్ర, పుదీనా, ఉప్పు కలిపిన ఒక గ్లాసు మజ్జిగ తీసుకుంటే అమృతంలా పని చేస్తుంది. మార్కెట్‌లో లభించే రసాయనాలతో కూడిన శీతల పానీయాలకు ఇది ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఇందులో సుమారు 90 శాతం నీరు, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. ఈ కారణంగా, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో, నీటి సమతుల్యతను కాపాడటంలో మజ్జిగ అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది. మజ్జిగలో ఉండే రిబోఫ్లేవిన్, శరీరంలోని శక్తి ఉత్పత్తి వ్యవస్థలకు అవసరమైన బీ విటమిన్.




# డగౌట్‌లో సెల్‌ఫోన్.. రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్‌కు బీసీసీఐ నోటీసులు

గౌహతి: రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమి బిందర్ చిక్కుల్లో పడ్డారు. గత శుక్రవారం ఆర్సీబీతో మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఆయన డగౌట్‌లో సెల్‌ఫోన్‌తో కనిపించారు. ఈ ఘటన పట్ల బీసీసీఐ సీరియస్‌గా ఉంది. రోమి బిందర్‌కు ఇవాళ బీసీసీఐ నోటీసులు జారీ చేసింది. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడినట్లు బిందర్‌పై ఆరోపణలు వస్తున్నాయి. టీమ్ డగౌట్‌లో ప్లేయర్లు ఉండే ప్రదేశంలో మేనేజర్ రోమి బిందర్ సెల్‌ఫోన్ చూస్తున్నట్లు



దృశ్యాలు రిలీజ్ అయ్యాయి. పక్కనే కూర్చుకున్న వైభవ్ సూర్యవంశీ.. అతని ఫోన్‌ను తీక్షణంగా చూస్తున్నట్లు ఆ వీడియోలో ఉన్నది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. దీనిపై చర్యలు తీసుకోవాలని మాజీ ఐపీఎల్ చైర్మెన్ లలిత్ మోదీ కూడా డిమాండ్ చేశారు.బీసీసీఐకి చెందిన యాంటీ కరప్షన్ అండ్ సెక్యూర్టీ యూనిట్(ఏసీఎస్‌యూ) రోమి బిందర్‌కు నోటీసులు జారీ చేసింది. దర్యాప్తులో భాగంగా ఈ చర్యకు పాల్పడింది. అయితే 48 గంటల్లో ఆయన తన వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం రోమి బిందర్ డగౌట్ ఏరియాలో ఫోన్ పట్టుకున్నారో తన వివరణలో చెప్పాల్సి ఉంటుంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాలని ఏసీఎస్‌యూ విభాగాన్ని ఆదేశించామని, దీనిపై నివేదికను ఇవ్వాలని కోరినట్లు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మెన్ అరుణ్ ధుమాల్ ఓ మీడియాతో తెలిపారు. అయితే ఆరోగ్య కారణాల కోసం బిందర్ ఫోన్ వాడి ఉంటారని భావిసత్ఉన్నారు.గతంలో ఆర్ఆర్ టీమ్ మేనేజర్‌కు ఆరోగ్య సమస్యలు ఎదరయ్యాయి. నాగపూర్‌లో ఓసారి ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించారు. మెడికల్ కారణాల చేత ఆయన తన ఫోన్‌కు డగౌట్‌కు తీసుకెళ్లే వీలు ఉంది, కానీ అక్కడ కూర్చుని ఫోన్‌ను వాడరాదు అని నియమావళి ఉన్నట్లు తెలుస్తోంది. రోమి ఇటీవల 10 కిలోల బరువు తగ్గినట్లు కొన్ని రిపోర్టుల ద్వారా తెలిసింది. అయితే రోమి మెడికల్ కండీషన్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ అధికారులు చర్యలు తీసుకుంటారని చెబుతున్నారు.


# ఐపీఎల్ 2026: రోహిత్ శర్మ గాయంపై రూథర్‌ఫర్డ్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2026 భాగంగా ఆదివారం వాంఖడే స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రోహిత్ గాయం ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. తాజాగా రోహిత్ గాయంపై మ్యాచ్ అనంతరం ముంబై స్టార్ షేర్ఫేన్ రూథర్‌ఫర్డ్ అప్‌డేట్ ఇచ్చాడు.మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. 'రోహిత్ తొడ కండరాలు పట్టేసినట్లు అనిపిస్తోంది. కానీ కచ్చితంగా నాకు తెలియదు. వైద్యులు కూడా రోహిత్ గాయంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుతం అతడు మా వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. స్కాన్ రిపోర్ట్‌ల కోసం వేచి చూస్తున్నాం. రోహిత్ ఫిట్‌నెస్ గురించి త్వరలోనే పూర్తి సమాచారం తెలుస్తుంది' రూథర్‌ఫర్డ్



పేర్కొన్నాడు.ఒకవేళ రోహిత్ గాయం తీవ్రత గ్రేడ్-1గా ఉంటే పూర్తిగా కోలుకోవడానికి సుమారు నాలుగు వారాల సమయం పడుతుందని క్రీడా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. అదే జరిగితే రోహిత్ ఐపీఎల్ 2026 మధ్యలోనే వైదొలిగే అవకాశముందని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.. ఏదేమైనప్పటికి రోహిత్ త్వరగా కోలుకుని తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని అతడి అభిమానులు, ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ ఆశిస్తున్నారు.రాయల్స్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో 241 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్‌కి రోహిత్ శర్మ మంచి ఆరంభాన్ని ఇచ్చేందుకు ప్రయత్నించాడు. కానీ 6వ ఓవర్‌లో రోహిత్‌కు తొడ కండరాలు పట్టేశాయి. వికెట్ల మధ్య పరిగెత్తేందుకు చాలా ఇబ్బంది పడ్డాడు. వెంటనే ఫిజియో మైదానంలోకి వచ్చి రోహిత్‌ను పరీక్షించాడు. అయినా ఏ మాత్రం రోహిత్ తొడ కండ నొప్పి తగ్గలేదు. దీంతో అదే ఓవర్‌లో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.

# ఎంఐతో మ్యాచ్‌లో కోహ్లీకి గాయం.. ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ ఏమన్నాడంటే?



ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మూడో విజయాన్ని నమోదు చేసింది. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌పై 18 పరుగుల తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. 240 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, రజత్ పాటీదార్ హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేయకపోవడంపై చర్చ మొదలైంది.గాయం కారణంగా కోహ్లీ డగౌట్‌లోనే ఉండిపోయాడు. అతడి స్థానం బెథెల్ సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్‌గా మైదానంలోకి వచ్చాడు. చీలమండ గాయంతో ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. మ్యాచ్ అనంతరం కూడా అతడు కుంటుతూ వీడియోలకు చిక్కాడు. దీంతో అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కోహ్లీ గాయంపై కెప్టెన్ రజత్ పాటీదార్ స్పందించాడు. 'కోహ్లీ గాయంపై పూర్తి సమాచారం లేదు. ఉన్నట్టుండి మైదానాన్ని వీడాడు. అయితే ప్రస్తుతం మాత్రం అతడు బాగానే ఉన్నాడు. గాయం తీవ్రత పెద్దది కాదనే అనిపిస్తోంది' అని రజత్ తెలిపాడు.వాంఖడేలో ముంబైపై విజయం సాధించడం గొప్పగా ఉందని రజత్ తెలిపాడు. తన గెలుపుపై మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. 'ముంబైలో.. ముఖ్యంగా ఈ గ్రౌండ్‌లో ఆడి గెలవడం ప్రత్యేకం అనుభూతినిస్తోంది. విరాట్ భాయ్, సాల్ట్ జట్టుకు శుభారంభాన్ని ఇచ్చారు. అక్కడి నుంచే ఆధిపత్యం ప్రదర్శించగలిగాం. ఆ తర్వాత నేను, టిమ్ డేవిడ్ దూకుడుగా ఆడటం వల్ల జట్టు భారీ స్కోర్ చేయగలిగింది. నాకు స్పిన్ అంటే ఇష్టం అంటారు. కానీ నిజానికి నాకు పేస్ బౌలింగ్ ఎదుర్కోవడమే ఎక్కువగా నచ్చుతుంది. ఈ పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉంది' అని రజత్ వెల్లడించాడు.


# ఆ తెలుగోడు వేస్ట్.. అతనికి అంత సీన్ లేదు: మాజీ సెలెక్టర్

ఐపీఎల్ 2026 సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు కష్టాలు ముదురుతున్నాయి. ఈ సీజన్‌లో వరుసగా మూడు ఓటములతో పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి పడిపోయిన ముంబై జట్టుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్సీబీతో జరిగిన ఉత్కంఠ పోరులోనూ 18 పరుగుల తేడాతో పరాజయం పాలు కావడం జట్టులో ఉన్న లోపాలను మరోసారి బయటపెట్టింది. ముఖ్యంగా ఆ జట్టు మిడిలార్డర్ బ్యాటర్ తిలక్ వర్మ ప్రదర్శనపై మాజీ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తిలక్ వర్మకు విధ్వంసకర బ్యాటింగ్ చేసే శక్తి లేదని క్రిస్ శ్రీకాంత్ కుండబద్ధలు కొట్టినట్లు చెప్పారు. ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ కేవలం 20 బంతుల్లో 53 పరుగులు చేసి మ్యాచ్ ముంబై నుంచి లాగేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. తిలక్ వర్మ కనీసం అలాంటి ప్రభావవంతమైన ఇన్నింగ్స్ ఒక్కడి కూడా ఆడలేకపోతున్నాడని శ్రీకాంత్ విమర్శించారు.టీ20 క్రికెట్లో నిలకడ కంటే ఇంపాక్ట్ చూపడమే ముఖ్యమని క్రిస్ శ్రీకాంత్ అభిప్రాయపడ్డారు. తిలక్ వర్మ గత రెండు మూడు సీజన్ల నుంచి ముంబైకి భారంగా మారాడని.. తిలక్ 10 మ్యాచ్‌ల్లో 7 మ్యాచ్ లు ఆడి తక్కువ పరుగులు చేయడం కంటే.. ఆడే 4 మ్యాచ్‌ల్లోనైనా జట్టును ఒంటిచేత్తో గెలిపించేలా ఆడాలని ఆయన సూచించారు. ఈ సీజన్లో ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌ల్లో తిలక్



వర్మ కేవలం 35 పరుగులు చేయడం అతని ఫామ్ ఎంత దారుణంగా ఉందో తెలియజేస్తోందని ఆయన ఎద్దేవా చేశారు.నాకు ఏ బౌలర్ అయినా ఒక్కటే.. ఆయనే నా మెంటార్: వైభవ్ సూర్యవంశీనాకు ఏ బౌలర్ అయినా ఒక్కటే.. ఆయనే నా మెంటార్: వైభవ్ సూర్యవంశీచివరగా ముంబై ఇండియన్స్ యాజమాన్యానికి క్రిస్ శ్రీకాంత్ ఓ కీలక సూచన చేశారు. 200 కంటే ఎక్కువ పరుగులు ఛేధించే సమయంలో తిలక్ వర్మ ఏ మాత్రం పనికిరాడని.. అందుకే అతడిని బ్యాటింగ్ ఆర్డర్‌లో ఆరు లేదా ఏడో స్థానానికి పంపాలని సూచించారు. అలా చేయడం వల్ల అతనిపై ఒత్తిడి తగ్గి స్వతంత్రంగా ఆడే అవకాశం ఉంటుందని విశ్లేషించారు

# ముంబై ఇండియన్స్ బౌలింగ్‌లో మెరుగుపడాల్సిందే.. ఇర్ఫాన్ పఠాన్ కీలక సూచనలు




ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ జట్టు అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ఎంఐ.. ఈ సీజన్‌లో వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. ఆడిన నాలుగు మ్యాచుల్లో ఒక్కటి మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతోంది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై 18 పరుగుల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. టాస్ గెలిచినప్పటికీ ఎంఐ బౌలర్ల పేలవ ఫామ్ వల్ల ఆర్సీబీ 240 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బుమ్రా, బౌల్ట్, మయాంక్ మార్కండే వంటి బౌలర్లు పూర్తి ఈ మ్యాచ్‌లో పూర్తిగా చేతులెత్తేశారు. తాజాగా ముంబై ఇండియన్స్ బౌలింగ్ విభాగంపై టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడాడు. ముఖ్యంగా ట్రెంట్ బౌల్ట్ ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశాడు.'కొత్త బంతితో బౌల్ట్‌కు ఇంతకుముందు ఉన్న స్వింగ్, వేగం ఇప్పుడు కనిపించడం లేదు. వికెట్లు తీయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. అయినప్పటికీ వికెట్లు మాత్రం తీయలేకపోతున్నాడు. పిచ్ ఫ్లాట్‌గా ఉండొచ్చు.. ఎలాగైనా ఉండొచ్చు.. కానీ బౌల్ట్ అంటే బౌల్టే! తిరిగి పుంజుకుని అదరగొడతాడనే నమ్మకం ఉంచాలి. అతడిలో ఆ సామర్థ్యం ఉంది. ముఖ్యంగా పవర్ ప్లేలో అతడి గణాంకాలు క్షీణిస్తున్నాయి. కాబట్టి ఆ దశలో ముంబై బౌలింగ్ మెరుగుపరచడం అత్యంత కీలకం. మరోవైపు స్పిన్ విభాగంలో మయాంక్ మార్కండేపై ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇప్పటివరకు అతడి నుంచి మంచి ప్రదర్శనలు రాలేదు' అని ఇర్ఫాన్ పఠాన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు.కాగా ఆర్సీబీపై బౌల్ట్ తన 4 ఓవర్ల కోటాలో 50 పరుగుల సమర్పించుకుని కేవలం ఒక్క వికెట్ తీశాడు. ఈ సీజన్‌లో బౌల్ట్‌కిదే తొలి వికెట్. మయాంక్ మార్కండే 2 ఓవర్లు వేసి ఏకంగా 40 పరుగులు ఇచ్చేశాడు. స్టార్ పేసర్ బుమ్రా.. ఈ సీజన్‌లో వికెట్ల ఖాతానే తెరవలేదు. ఆర్సీబీపై 4 ఓవర్లు వేసి 35 పరుగులు సమర్పించుకున్నాడు. మొత్తంగా 240 పరుగుల భారీ స్కోర్‌ను అడ్డుకోవడంలో ముంబై బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు.

# ఆశా భోస్లే మృతదేహం వద్ద కన్నీళ్లు పెట్టుకున్న సచిన్ టెండూల్కర్



ప్రముఖ గాయని ఆశా భోస్లే ఆదివారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 92 ఏళ్ల వయసులో ఆమె కన్నుమూసింది. ఆశా అంత్యక్రియలు సోమవారం ముంబైలోని శివాజి పార్క్‌లో జరగనున్నాయి. ప్రస్తుతం ఆమె భౌతికకాయాన్ని సందర్శనార్థం ఆశా స్వగ్రామం ముంబైలో ఉంచారు. ఈ క్రమంలో ఆశా పార్థివ దేహానికి భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, అతడి భార్య అంజలితో కలిసి నివాళులు అర్పించాడు.ఆశా భోస్లేతో సచిన్ కుటుంబానికి చాలా కాలంగా అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తూ సచిన్ కంటతడి పెట్టుకున్నాడు. అక్కడే ఉన్న ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపం తెలిపాడు. ఆయనతో పాటు ఆశా భోస్లేను చివరిసారిగా చూసేందుకు వచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు కూడా కన్నీటి వీడ్కోలు పలికారు. సంగీత ప్రపంచంలో ఆమె సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు.


# 48 గంటల్లో వివరణ ఇవ్వాలి.. రోమి భిందర్‌కు బీసీసీఐ నోటీసులు



ఐపీఎల్ 2026లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ జరుగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మేనేజర్ రోమి భిందర్ డగౌట్‌లో ఫోన్ వాడటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. తాజాగా అతడిపై బీసీసీఐ కఠిన చర్యలకు ఉపక్రమించింది. 48 గంటల్లో ఈ అంశంపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. అయితే ఆరోగ్య అత్యవసర పరిస్థితుల కారణంగానే రోమి భిందర్ డగౌట్‌లో ఫోన్ వాడాల్సి వచ్చిందంటూ పలు నివేదకలు పేర్కొన్నాయి. ఆ సమయంలో రోమి పక్కనే ఆర్ఆర్ విధ్వంసకర బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ఉండటం ఆందోళన కలిగిస్తోంది.ఈ ఘటనపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్పందించారు. 'ఈ విషయాన్ని యాంటీ కరప్షన్ అండ్ సెక్యురిటీ యూనిట్(ఏసీఎస్‌యూ)కి అప్పగించాం. పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించాం' అని తెలిపారు. ఏసీఎస్‌యూ ఇప్పటికే భిందర్‌కు 48 గంటల గడువు ఇస్తూ నోటీస్ పంపినట్లు సమాచారం. ఇదిలా ఉంటే, ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందించాడు. రోమిపై కఠిన చర్యలు తీసుకోవాలని బహిరంగంగా డిమాండ్ చేయడం గమనార్హం.భిందర్ ఫోన్ వినియోగం వెనుక వైద్య కారణాలు ఉన్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. గతంలో తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యతో చికిత్స పొందిన ఆయన, ప్రస్తుతం ఆస్తమాతో బాధపడుతున్నట్లు సమాచారం. 'ఆరోగ్య పరిస్థితుల కారణంగా రోమి భిందర్ ఎక్కువగా నడవలేరు. డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లేందుకు మెట్లు ఎక్కాల్సి రావడంతో డగౌట్‌లోకి ఫోన్ తెచ్చుకున్నారు. కాల్, మెసేజెస్ లాంటివి ఏమీ చేయలేదు. కేవలం స్క్రోల్ చేశారు' అని జట్టు వర్గాలు వెల్లడించాయి. అతడి ఆరోగ్య పరిస్థితులను బీసీసీఐ పరిగణనలోకి తీసుకుంటుందని అనుకున్నప్పటికీ.. తాజాగా నోటీసులు జారీ చేయడం కొసమెరుపు. ఈ వివాదంపై ఏసీఎస్‌యూ తుది నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# సన్ రైజర్స్ జట్టులోకి ఊహించని బౌలర్ రీ ఎంట్రీ!

సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంత మైదానంలో మరో కీలక మ్యాచ్‌కు సిద్ధమైంది. ఉప్పల్ వేదికగా సోమవారం రాజస్థాన్ రాయల్స్‌తో పోరులో సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. ఈక్రమంలో హైదరాబాద్ జట్టులోకి ఊహించని ఓ బౌలర్ రీఎంట్రీ ఇస్తున్నాడని సమాచారం. జయదేవ్ ఉనద్కత్ బదులు టీమిండియాకు ఆడిన శివం మావిని రంగంలోకి దిగనున్నట్లు క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.శివం మావి పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు వికెట్లు కూడా తీయగలడు. 2018లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన శివం మావి.. ఇప్పటికి 32 మ్యాచ్‌లు ఆడి 30 వికెట్లు తీయగలిగాడు. చివరగా 2022లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున బరిలోకి దిగాడుసన్‌రైజర్స్ శివం మావిని రూ. 75 లక్షలకు కొనుగోలు చేసింది. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో అతడికి రీఎంట్రీ ఇచ్చే అవకాశం దక్కుతుందేమో చూడాలి. అలా దక్కితే మాత్రం నాలుగేళ్ల తర్వాత జట్టులోకి ఎంట్రీ ఇచ్చినట్లు అవుతోంది.అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, సలీల్ అరోరా, నితీశ్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, శివాంగ్ కుమార్, హర్షల్ పటేల్, ఇషాన్ మలింగ/బ్రైడన్ కార్సే, జయదేవ్ ఉనద్కత్/శివం మావి.




# ప్యారడైజ్ నుంచి కాయడు లోహార్ లుక్ విడుదల




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయడు లోహార్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయడు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ







# ఉజ్జయిని మహాకాళేశ్వరుడిని దర్శించుకున్న సారా అర్జున్




బాలీవుడ్ నటి, 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్ శనివారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని శ్రీ మహాకాళేశ్వరుడిని దర్శించుకున్నారు. ఉదయం ఉజ్జయిని మహాకాళేశ్వరుడి ఆలయానికి చేరుకున్న ఆమెకి ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఇక సారా మహాకాళేశ్వరుడిని దర్శించుకోవడంతో పాటు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన భస్మ హారతి సేవలో పాల్గోంది. ఈ పవిత్ర ఆధ్యాత్మిక యాత్ర ముగించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తనకు మాటలు రావడం లేదని, స్వామివారి పిలుపు రావడం వల్లే తాను ఇక్కడికి రాగలిగానని తెలిపారు. ప్రపంచంలో దీనిని మించిన గొప్ప అనుభూతి మరొకటి లేదని, ఈ పర్యటన తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మహాకాళేశ్వర ఆలయంలో జరిగే క్రతువుల్లో భస్మ హారతికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రతిరోజూ తెల్లవారుజామున 3:30 నుండి 5:30 గంటల మధ్య బ్రహ్మ ముహూర్తంలో ఈ పూజను నిర్వహిస్తారు. ఆలయ తలుపులు తీసిన వెంటనే స్వామివారికి పాలు, పెరుగు, నెయ్యి, చక్కెర, తేనెతో కూడిన పంచామృత అభిషేకం చేస్తారు. అనంతరం గంధం, ఇతర సుగంధ ద్రవ్యాలతో అలంకరించి, మంత్రోచ్చారణలు, శంఖ నాదాలు, డప్పు వాయిద్యాల మధ్య భస్మ హారతిని కన్నుల పండువగా జరుపుతారు. ఇక హిందూ ధర్మంలోని 12 జ్యోతిర్లింగాలలో ఉజ్జయిని మహాకాళేశ్వరుడు ఒకరిగా పూజలందుకుంటున్నారు. ఈ భస్మ హారతిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. అందుకే దేశవిదేశాల నుంచి భక్తులు

# తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు




సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది. ఇది టాలీవుడ్‌లోని సానుకూల వాతావరణాన్ని, కళాకారుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.



# నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్




పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పుకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర

# జననాయగన్' లీక్ వ్యవస్థలో లోపం

## నటుడు కమలహాసన్ ఆవేదన

ప్రస్తుతం ఇండస్ట్రీలో 'జననాయగన్' లీక్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై అగ్రహీరోలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విడుదల కూడా కాకముందే సినిమా లీక్ కావడంతో అటు దర్శకనిర్మాతలు కూడా షాక్ అయ్యారు. వెంటనే పైరసీని ఆన్‌లైన్ నుంచి తొలగించాలని లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లీక్ అయిన సన్నివేశాలను షేర్ చేయడం కూడా చట్టపరమైన నేరమేనని ఎవరూ షేర్ చేయొద్దంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీలోని ప్రముఖులు దీనిపై వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. సినిమా దురదృష్టవశాత్తూ లీక్ కావడం తననెంతో ఆందోళనకు గురి చేసిందని చిరంజీవి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో స్టార్ హీరో కమల్‌హాసన్ పోస్ట్ వైరల్‌గా మారింది. సెన్సార్ జాప్యం వల్లే సినిమా లీక్ అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'జననాయగన్ సినిమా లీక్ అవడం అనుకోకుండా జరిగిన విషయం కాదు. ఇది వ్యవస్థ వైఫల్య ఫలితం. దీని పనులు సకాలంలో జరిగిఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. సెన్సార్‌బోర్డులో జరిగిన విపరీతమైన జాప్యం పైరసీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. పైరసీ రాజకీయాలకు అతీతమైనది. అది కళపై, కళాకారుడి పైన చేసే దాడి. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల కృషిని ప్రమాదంలో పడేస్తుంది. అలాగే మనం ప్రేమించే సినిమాను నిలబెడుతున్న వాళ్లపై, నిజాయతీగా పన్ను చెల్లిస్తున్న నిర్మాతలు, థియేటర్ యజమానులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వ్యవస్థ విఫలమైనప్పుడు సినిమాను ఎవరు కాపాడతారు? విడుదల విషయంలో చట్టపరమైన ఇబ్బందులు

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**